# కర్నూలు । నంద్యాల వార్త

7 జూలై , 2023 శుక్రవారం పేజీలు 4


## బడి బయటి పిల్లలను బడిలో చేర్చండి..

**: విద్యాశాఖ అధికారులకు జిల్లా కలెక్టర్ డా.జి.సృజన ఆదేశం**



**కర్నూలు, జూలై 06, ప్రభాతవార్త :** బడి బయట పిల్లలను పాఠశాలల్లో చేర్పించే పూర్తి బాధ్యత మండల విద్యాశాఖ అధికారులదే అని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన పేర్కొన్నారు. కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో వివిధ అంశాలపై విద్యా శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత రెండు రోజుల్లో వాలంటీర్ల ద్వారా 5 నుండి 18 ఏళ్ల విద్యార్థుల సర్వే శాతాన్ని కొన్ని మండలాల్లో 90 శాతం తీసుకొని వచ్చారని, అయితే కేవలం ఆలూరు, కౌతాళం, చిప్పగిరి మండలాల్లో తక్కువ శాతం సాధించడం వల్ల మిగిలిన మండలాలు 90 శాతం నమోదు చేసినా జిల్లా వెనక పడుతోందని కలెక్టర్ పేర్కొన్నారు. కృష్ణగిరి, సి.బెళగల్, ఓర్వకల్లు మండలాలు 100 శాతం పురోగతి సాధించాయని, వారు సాధిస్తున్నప్పుడు మీరు సాధించడానికి సమస్య ఏంటని సంబంధిత మండల విద్యాశాఖ అధికారుల మీద ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీడీవోలతో సమన్వయం చేసుకొని వాలంటీర్ యాప్ నందు విద్యార్థుల సర్వే శాతాన్ని రేపు సాయంత్రం లోపు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని, లేదంటే చర్యలు తప్పవని సంబంధిత మండల విద్యాశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. 24,424 బడి బయట పిల్లలను గుర్తించి పాఠశాలల్లో చేర్పించాల్సి ఉందని, అందులో సిస్టం డ్రాప్ ఔట్ పిల్లలు 11,865 మంది ఉన్నారని, స్కూల్ డ్రాప్ ఔట్ పిల్లలు 12,559 మంది ఉన్నారని కలెక్టర్ పేర్కొన్నారు. పాఠశాలలు మొదలు అవ్వకముందే బడి బయట పిల్లలను గుర్తించి వారిని పాఠశాలలో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని పదేపదే చెబుతున్నప్పటికీ కూడా ఎందుకింత అలసత్వం జరుగుతోందని కలెక్టర్ విద్యాశాఖ అధికారుల మీద ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా కర్నూలు, ఆదోని.. ఎమ్మిగనూరు, కల్లూరు మండలాల్లో

2లో



## ముందస్తు ఎన్నికలకు టీడీపీ సిద్ధం..!

**టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు కోట్ల**

ముందస్తు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా టీడీపీ సిద్దంగా ఉందని గెలుపుబావుట ఎరగవేస్తామని చంద్రబాబు నాయుడిని సీఎం చేస్తామని సీఎం జగన్‌కు ఎన్నికల జ్వరం పట్టుకుందని కేంద్ర మాజీ మంత్రి,టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి అన్నారు.గురువారం గాజులదిన్న ప్రాజెక్టులో జరుగుతున్న కట్టఎత్తు పనులను ఆయన సందర్శించారు. పనులు జరుగుతున్న తీరును చూసి అసంతృప్తి వ్యక్తం చేశారు.

**గోనెగండ్ల జూలై 6 ప్రభాతవార్త :** పనులలో నాణ్యత లేదని భారీ వర్షం వస్తే ఆ నీటికి కట్ట కోతలు పడేవిధంగా ఉందని కాంట్రాక్టర్,వైసిపి నాయకుల కక్కుర్తి బుద్ధికి ఈ పనులు నిదర్శం అని ఆయన అన్నారు. క్రస్ట్ గేట్లను నీటి సామర్థ్యంను ఆయన పరిశీలించారు.ఇరిగేషన్ అధికారులతో ఆయన మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉన్న మంత్రులకు,ఎమ్మెల్యేలకు ప్రాజెక్టులపై అవగాహన లేదని వారికి కేవలం ఇసుక మాఫియా, మైనింగ్ మాఫియా, అక్రమ మద్యంను అమ్ముకోవడంలో తెలివి రైతుల సంక్షేమంలో లేదని ఎద్దేవ చేశారు.నాలుగేళ్లలో విద్యుత్ చార్జీలు,బస్సు చార్జీలు,పెంచి ప్రజలపై పెనుభారం మోపాడని ఆయన విమర్శించారు.వైసిపి నాయకుల ఆనాలోచిత చర్యల కారణంగా పండిన పంటలకు గిట్టుబాటు ధర లేదని కూరగాలయ ధరలు ఆకాశాన్ని చూపుతున్నాయన్నారు.దీంతో పేదలు,రైతులు ఇబ్బందులు పడుతునా న్నరని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.వైసిపి నాయకులను రాష్ట్రం నుంచి తరిమికొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.నాలుగేళ్లలో ఒక్క ప్రాజెక్టు కూడా నిర్మించలేదని రైతులపై కపట ప్రేమ వలబోస్తు ప్రజలను,రైతులను మోసం చేస్తున్నాడని అన్నారు.తెలుగుదేశం చంద్రబాబు పాలన కోసం ఏపీ ప్రజలు ఎదురు చూస్తున్నారని ఆయన అన్నారు.టీడీపీ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపు ఆర్‌డీఎస్,గుండ్రేవులు,వేదవతి ప్రాజెక్టులను పూర్తి చేసి ఎల్లెల్సీ అండర్‌గ్రౌండ్ పైప్‌లైన్ ఏర్పాటు చేసి తమ నిజాయితిని,రైతులపై టీడీపీకి ఉన్న ప్రేమను నిరుపించుకుంటామని అన్నారు.ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ కృష్ణారెడ్డి, పరమేశ్వరం రెడ్డి, అడ్వకేట్ చంద్రశేఖర్,మాజీ సర్పంచ్ రంగముని, యూనుష్, బాబునాయుడు,చెన్నలరాయుడు,కౌలుట్లయ్యనాయుడు,వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## గ్రామాలను వదలని.. సారా కంపు..!

- విచ్చలవిడిగా వెలుస్తున్న నాటుసారా బట్టీలు
- అధికారుల దాడులు..కనిపించని ఫలితాలు
- పుట్టగొడుగుల్లా వెలుస్తున్న సారా తయారీ కేంద్రాలు
- గ్రామాలకు తరలిపోతున్న నాటుసారా
- కేసులు పెట్టినా తయారుదారులలో రాని మార్పు
- మండలంలో కుటిర పరిశ్రమగా మారిన సారా తయారి



మద్యపానం ఆరోగ్యానికి హానికరమని తెలిసినప్పటికి మద్యం అమ్మకాల జోరు తగ్గడంలేదు. మద్యంను నివారించాల్సిన ప్రభుత్వాలే మద్యం విక్రయాలను కొనసాగించడం విశేషం. అక్రమ మద్యాన్ని, నాటుసారా తయారీ, విక్రయాలను అరికట్టాల్సిన భాధ్యత ఉన్న అబార్కిశాఖ అధికారులు సిబ్బంది, మద్యం అమ్మకాల లక్షాల సాధనలో మునిగి తేలుతున్నారు. అధిక ధరలకు మద్యాన్ని కోనుగోలు చేయలేని మద్యపాన ప్రియులు నాటుసారాను ఆశ్రయిస్తున్నారు. తాగునీరు లేని గ్రామాలు ఉన్నాయోమో కాని సారా దోరకని గ్రామం లేదంటే అతిశయోక్తి లేదు.

**ప్యాపిలి జూలై6(ప్రభాతవార్త):** ప్యాపిలి మండలంలోని కొండ ప్రాంతంలో నాటుసారా ఘాటు తగ్గడం లేదు. మండలంలోని వివిధ ప్రాంతాలలో సారా బట్టిలను కుటిర పరి శ్రమలుగా మార్చుకున్నారు. మండల పరిధిలోన బూరుగుల శివారు ప్రాంతాలు, అలేబాద్‌తాండ పరిసర ప్రాంతాలలో సారా బట్టిలు వెలుస్తున్నాయి. ఎక్సైజ్‌శాఖ అధికారులు దాడులు చేసి సారాబట్టిలను ధ్వంసం చేసి వెళ్ళిన రెండురోజుల్లోనే సారా బట్టిలను ఏర్పాటు చేసి సారాను తయారు చేసి గ్రామాలకు సరఫరా చేసు_న్నారు. పల్లెసీమల్లో సారా అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. నాటుసారా రెడిగా ఉందనే విధంగా సారా తయారీని విచ్చలవిడిగా చేస్తున్నారు. సారా తయారీదారులపై ఎన్ని సార్లు కేసులు పెట్టి జైలుకు పంపుతున్నప్పటికి మండలంలో కొండ ప్రాంతాలలో సారా తయారు, అమ్మకాలు మాత్రంగా ఆగడం లేదు. సారా పానం వల్ల ఆరోగ్యాలకు చేటు అని తెలిసినప్పటికి సారా ప్రియులు మాత్రం తగ్గేదేలా అంటూ సారాను సేవిస్తున్నారు. ఇప్పటికైన ఎక్సైజ్ అధికారులు స్పందించి నాటుసారా తయారీ, అమ్మకాలను పూర్తి స్థాయిలో నివారించాలని ప్రజలు కోరారు.

## హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకులో.. అగ్నిప్రమాదం

**- రూ.6 లక్షల అస్తినష్టం**



**నంద్యాల, జూలై 6, ప్రభాతవార్త ప్రతినిధిః** నంద్యాల జిల్లా పరిధిలోని ఆళ్లగడ్డ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకులో గురువారం తెల్లవారుజామున అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. బ్యాంకులో షాట్‌సరూ క్యుట్ వల్ల ఈప్రమాదం జరిగినట్లు స్టేషన్ ఫైర్ అఫీసర్ వీరారెడ్డి తెలిపారు. జిల్లా ఫైర్ అధికారి జయన్న అధ్వర్యంలో ప్రమాద సంఘటన స్థలానికి ఫైర్ ఇంజన్‌ను సకాలంలో పంపించి అర్పివేశారు. ఆళ్లగడ్డ అగ్నిమాపక కేంద్రం సమయానికి బ్యాంకు వద్దకు చేరుకొని మంటలను అదపులోకి తెచా ్చరు. బ్యాంకులో ఉన్న కంప్యూటర్లు, ఏసిలు, ఫర్నిచర్, రికార్డులు దాదాపుగా పూర్తిగా కాలిపోయాయి. సుమారుగా రూ.6 లక్షల అస్తినష్టం జరిగినట్లు ఫైర్ అధికారులు పేర్కొంటున్నారు. ప్రమాదానికి షాట్‌సరూ క్యుట్ కారణమని బ్యాంకు మేనేజర్ ఖలీల్ పేర్కొంటున్నారు. వివరాలను ఉన్నతాధికారులకు తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు.

## గంజాయి, గుట్కాలపై పోలీసులు ఉక్కుపాదం

- జిల్లాలో గత వారం రోజులుగా స్పెషల్ డ్రైవ్‌లు
- 43.5 కేజిల గంజాయి పట్టివేత
- 33 మంది మట్కాకేసుల్లో 76 మంది అరెస్టు



**నంద్యాల క్రైం, జూలై 6, ప్రభాతవార్తః** గుట్కా, మట్కా, గంజాయిలపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. జిల్లాలోని స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించారు. 43 కేజిల 5 గ్రాములు పట్టివేత 36 మంది అరెస్టు, మట్కా కేసులో 76 మందిని అరెస్టు చేశామని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి పేర్కొన్నారు. గంజాయి కేసులో పరారీలో వున్నవారిని గుర్తించేందుకు ప్రతే ్యక బృందాలు ఏర్పాటు చేశామని తెలిపారు. గుర వారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో అడిషనల్ ఏస్పీ జి వెంకటరాముడు, డిఎస్పీ మహేశ్వరం రెడ్డి, రూరల్ సిఐ రవీంధ్ర, ఎస్ఐ నాగరాజులతో కలిసి ముద్దాయిల వివరాలను వెల్లడించారు. గౌరవ డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి ఐపిఎస్ అదేశాల మేరకు కర్నూలు రేంజ్ డిఐజి సెంధిల్‌కుమార్ పర్యవేక్షణలో నంద్యాల జిల్లా ఎస్పీ అధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్‌ల నిర్వహణ చేపట్టారు. తూర్పు ఏజెన్సీ ప్రాంతం నుంచి వివిధ మార్గాల ద్వారా నంద్యాల జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చేరవేస్తున్నారన్న సమచారం మేరకు నిఘా పెట్టామన్నారు. నిఘాలో ఎస్‌బి పోలీసులు, సివిల్ పోలీసులు వివిధ ప్రాంతాల గంజాయిని పట్టుకునేందుకు ప్రతే ్యక చొరవతో గంజాయిని పటుకోవడం జరిగిందని తెలిపారు. మాధకద్రవ్యాల నియంత్రణకు పోలీసుల అధ్వర్యంలో వివిధ పాఠశాలలు, కళాశాలల్లో ప్రతే ్యక సదస్సులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వివిధ మాధకద్రవ్యాల ప్రభావం పడకుండా వారి భవిష్యత్తు నాశనం కాకుండ ఉండడం కోసం రెండురోజుల అవగాహన కార్యక్రమం చేయడం జరిగిందన్నారు. ఆత్మకూరు సబ్ డివిజన్‌లో 1, శ్రీశైలం పిఎస్‌లో 1 కేసులు నమోదు చేసి ముద్దాయిలను అరెస్టు చేయడం జరిగిందన్నారు. ఆళ్లగడ్డ సబ్‌డి

2లో

## 'జగనన్న సురక్ష' పారదర్శక పాలనకు నిదర్శనం..

**- ప్రజలకు సత్వర మేలు చేసేందుకే జగనన్న సురక్ష.. : ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి..**

**జంపాపురం(కోసిగి), జూలై 6, ప్రభాతవార్త** రాష్ట్రంలో జగనన్న సురక్ష పథకం ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పారదర్శకత పాలనకు నిదర్శనమని మంత్రాలయం నియోజకవర్గ ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి అన్నారు.. గురువారం మండలంలోని జంపాపురం పంచాయతీలో అప్పోజప్ప తాత మఠం ఆవరణంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ అహరోన్ అధ్యక్షతన, తహశీల్దార్ రుద్రగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.. ఈ సందర్భంగా మండల ఇంచార్జీ మురళీమోహన్‌రెడ్డి నేతృత్వంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంఎల్ఏ మాట్లాడుతూ ప్రభుత్వం అందించే పథకాలకు పార్టీలకతీతంగా అర్హత ఉండి లబ్దిపొందని వారు జగనన్న సురక్ష కార్యక్రమంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.. పేద ప్రజల అవసరాలకు అనుగుణంగా పంచాయతీలలో సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలతో పాటు విలేజ్ క్లినిక్‌లను ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయేలా జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని తెలిపారు..ఇక ప్రభుత్వానికి ప్రజలకు మధ్య ..

2లో



జగనన్న సురక్ష సేవలు..

## సద్వినియోగం చేసుకోండి..

**ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి**



**ఆత్మకూరు జూలై 6 ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రజలకు ఉచితంగా సేవలు అందించాలనే ఆశయంతో వైసిపి ప్రభుత్వం ముందుకు వెళుతుందని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి పేర్కొన్నారు గురువారం పట్టణంలోని 16,19, వార్డులలో జగనన్న సురక్ష కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ముందుగా 16.వ వార్డ్ కౌన్సిలర్ కురుపాటి విజయ్ చౌదరి వైసిపి సచివాలయ కన్వీనర్ వరకవి నాగరాజు పూల పుష్పంతో ఆహ్వానం పలికారు అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోఅన్ని పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు అర్హత కలిగిన ప్రతి ఒక్క లబ్ధిదారుడు సద్వినియోగం చేసుకునే విధంగా ముందుండాలని చెప్పారు ప్రజా సమస్యలు ఏమైనా ఉంటే నా దృష్టికి తీసుకొని వస్తే వార్డు కౌన్సిలర్లు కన్వీనర్లు గృహ సారథులతో కలిసి అభివృద్ధికి బాటలు వేస్తానని చెప్పారు ప్రజల దగ్గర నుంచి వచ్చే వినతులను నేనే పరిష్కారం చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు సచివాలయాలలో జగనన్న సురక్ష సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవడంలో ముందుండాలన్నారు ఎలాంటి సర్వీస్ ఛార్జీలు లేకుండా ఉచిత సేవలు అందించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు 11 సేవలు అందుబాటులోకి రావడంతో ప్రజలకు మరింతగా మెరుగైన సేవలు అందించే విధంగా వైసీపీ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియాపట్టణ అధ్యక్షులు. ఎన్ ఎస్ సయ్యద్ మీర్,వైస్ చైర్మన్ మూల రాజగోపాల్ వార్డు కౌన్సిలర్లు మారుబోతుల విజయ్ ఆర్యవైశ్య సీనియర్ నాయకులు జక్క మురళి శ్రీశైలం నియోజకవర్గం బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులువైసిపి నాయకులు వెంకటస్వామి గౌడ్ సచివాలయ కన్వీనర్ డీలర్ రమణ మరియు మున్సిపల్ అధికారులు గృహసారథులుసచివాలయ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు

## ప్రజలకు నిత్యం అందుబాటులో..ఉండాలి..!

- మణేకుర్తి గ్రామ పంచాయతీకి సంక్షేమ పథకాల ద్వారా రూ.6.60కోట్లు లబ్ది
- సచివాలయ సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వర్తించాలి : మంత్రి గుమ్మనూరు జయరాం

**ఆలూరు/ఆలూరు రూరల్,జూలై 6,ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామ సచివాలయాలను ప్రవేశపెట్టారని సచివాలయ సిబ్బంది ప్రజలకు నిత్యం అందుబాటులో..ఉండి వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించి ప్రతిఒక్కరు అంకితభావంతో విధులను నిర్వర్తించాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. గురువారం మండల పరిధిలోని గోనెహాల్ గ్రామంలో విలేజ్ ఫౌండేషన్ వారు రైతు సంఘాలు మరియు ప్రభుత్వ సహకారంతో నిర్మించిన హార్టికల్చర్ కలెక్షన్ కేంద్రం గోడౌన్‌ను మంత్రి గుమ్మనూరు జయరాం రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి జయరాం మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రైతన్నలకు అన్ని విధాలుగా అండగా రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. రైతన్నలకు పెట్టుబడి సాయంగా రైతు భరోసాను ఇస్తూ రైతులకు రైతుభరోసా కేంద్రాల ద్వారా ఎరువులు,నాణ్యమైన విత్తనాలు అందిస్తూ మరియు అనుకోని పరిస్థితుల్లో పంటనష్టం జరిగితే వైఎస్సార్ పంటల భీమా ద్వారా నష్టపోయిన రైతులకు భీమా ద్వారా పరిహారం అందచేస్తుందన్నారు. రైతన్నలకు సిఎం జగన్ పెద్దపీట కల్పించారన్నారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని తొలకరి రైతుల ఉత్పత్తి సంఘానికి సహకారం అందించిన రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత కల్పించిందన్నారు. అనంతరం మణేకుర్తి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేసి సచివాలయ సిబ్బందితో ప్రజలకు అందిస్తున్న సేవలపై ఆరాతీశారు. సచివాలయ సిబ ్బందితో మంత్రి మాట్లాడుతూ సిఎం జగన్ గాంధీజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యం గ్రామ సచివాలయాలతోనే సాధ్యమైందన్నారు. ప్రతి గ్రామంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా సచివాలయాలను ప్రారంభించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సచివాలయ సిబ్బందిని ఏర్పాటు చేశారన్నారు. సచివాలయ సిబ ్బంది కూడా పనుల నిమిత్తం సచివాలయానికి వచ్చిన వారి సమస్యలు తెలుసుకుని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. గ్రామస్తులతో మమేకమై ప్రతి ఇంటిని



దర్శించి గత మూడేళ్లలో ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాల గురించి వారికి వివరించి ఉన్న సమస్యలను విని క్షేత్రస్థాయిలోనే వాటిని పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టారు. మణేకుర్తి గ్రామ పంచాయతీలో అర్హులైన వారందరికి సంక్షేమ పథకాల ద్వారా సుమారు రూ.6.60కోట్లు లబ్ది చేకూరిందన్నారు. గ్రామ పంచాయతీ పరిధిలో మౌలిక సదుపాయాల కొరకు రూ.20లక్షలు మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రామాంజనేయులు,ఎంపిడిఓ అల్లాబకాష్,మంత్రి సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి, జడ్‌పిటిసి ఏరూరు శేఖర్, ఎంపిపి రంగమ్మ,మండల కన్వీనర్ వీరేష్,కురుకుంద సర్పంచ్ దేవిరెడ్డి,వైస్ ఎంపిపి భర్త శ్రీధర్,మాజీ జడ్‌పిటిసి రామ్‌భీమ్ నాయుడు,మండల సచివాలయ కన్వీనర్ ఈరన్న,నాయకులు వీరభద్రరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి,శ్రీధర్‌రెడ్డి,అనిల్‌రెడ్డి,వీరభద్ర,దీపక్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం - ఎమ్మెల్యే కాటసాని

**- రామవరం,లింగంబోడు,గడ్డమేకులపల్లె గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం**

**అవుకు, జూలై6, ప్రభాతవార్త:** అవుకు మండలంలోని రామవరం, లింగంబోడు, గడ్డమేకులపల్లె గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్య క్రమాన్ని బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గురువారం నిర్వహించారు.ఆయా గ్రామాలకు చేరుకున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి,అవుకు మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డిలకు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున ఘనస్వాగతం పలికారు.అనంతరం ఇంటింటికి వెళ్లి జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలు మరియు ప్రభుత్వ పనితీరును గ్రామ ప్రజలను స్వయంగా అడిగి తెలుసుకోవడమే కాకుండా అర్హులైన వారికి ఇంకా ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ది పొందనట్లయితే జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా లబ్ధిపొందాలని ప్రజలకు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల కష్టసుఖాలను పాదయాత్రలో తెలుసుకున్నారని ఆ సమయంలో ఇచ్చిన హామీల్లో ఇప్పటికే 98శాతం నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని,మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నింటిని ఆయన నెరవేర్చారని తెలియజేశారు.కరోనా కష్ట కాలంలో కూడా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొకూడదని జగనన్న ప్రభుత్వం సంక్షేమ ఫలాలను ఎటువంటి అవినీతికి తావులేకుండా వలంటీర్ల వ్యవస్థ ద్వారా నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతతుందని ఆయన తెలియజేశారు.సంక్షేమ అభివృద్ధే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని ఆయన తెలియజేశారు. రాబోయే 2024 ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో అవుకు మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి,వైసీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి,ఎంపిడివో వెంకటేశ్వరరెడ్డి, ఈవోఆర్డీ రామకృష్ణవేణి,వెటర్నరీ డాక్టర్ భారతిదేవి,ఏవో



అబ్దుల్, పంచాయతీరాజ్ ఏఈ గౌస్,ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కరీముల్లా,ట్రాన్స్‌కో ఏఈ పక్కీరయ్య,హౌసింగ్ ఏఈ కృష్ణారెడ్డి,రామవరం గ్రామ సర్పంచ్ మనోహర్ యాదవ్, మెట్టుపల్లె గ్రామ ఉపసర్పంచ్ మేకల వెంకటేశ్వరరెడ్డి,మండల గ్రామ సచివాలయ కన్వీనర్ తల్లం సుబ్రహ్మణ్యం,లింగంబోడు గ్రామ వైసీపీ నాయకులు పత్తి శివప్రసాద్,రమణయ్య, రామవరం గ్రామ వైసీపీ నాయకులు తిమ్మయ్య,మాజీ సర్పంచ్ మనోహర్, స్వామిదాస్, రామవరం గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ గంగన్న,రాజన్న,ఆయా గ్రామాల వైసీపీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు,గృహసారథులు,గ్రామ ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## జగనన్న సురక్షతో మెరుగైన సేవలు

**: ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలను పూర్తి చేయండి**

**కర్నూలు, జూలై 06, ప్రభాతవార్త :** జగనన్న సురక్ష క్యాంపుల ద్వారా అర్జీదారులకు మెరుగైన సేవలు అందజేసేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి అన్ని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. గురువారం జగనన్న సురక్ష, జగనన్నకు చెబుదాం, రీసర్వే, పంచాయతీ రాజ్, వ్యవసాయం తదితర అంశాలపై అన్ని జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.జవహర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టరు జవహర్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న సురక్షకు సంబంధించి వచ్చిన అర్జీలకు టోకెన్స్ రైజ్ చేసి వాటికి సర్వీసు రిక్వెస్ట్ రూపంలో నమోదు చేసి అర్జీదారులకు మెరుగైన సేవలు అందజేయాలన్నారు. అందులో భాగంగా ఇప్పటి వరకు 15 లక్షల టోకెన్స్ రైజ్ కాగా 13 లక్షల సర్వీసు రిక్వెస్ట్ నమోదు చేసి 11 లక్షల దరఖాస్తులను అప్రూవ్ చేయడం జరిగిందన్నారు. జగనన్న సురక్ష క్యాంపులు నిర్వహించినప్పుడు సదరు క్యాంపుల ఫొటోస్ తీసి అప్లోడ్ చేయాలన్నారు. . జగనన్నకు చెబుదాంకు సంబంధించి ఎక్కువ శాతం రెవెన్యూ, పంచాయతీ రాజ్, విద్యుత్ (ఎనర్జీ), మున్సిపాలిటీ, హోం శాఖలకు నుంచి ఎక్కువ దరఖాస్తులు వస్తున్నాయని వాటిని బియాండ్ ఎస్ఎల్ఏ కు వెళ్లకుండా పరిష్కరించాలన్నారు. రీసర్వే ఫేజ్-2 గ్రామాలకు సంబంధించి నిర్ణీత గడువు లోగా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. శాఖకు సంబంధించి పిఎం కిసాన్ ఈ-కెవైసి అథెంటికేషన్ జూలై 31వ తేది నాటికి పూర్తి చేయాలని అందుకు గాను వ్యవసాయ కార్యదర్శి, వాలంటీర్, విలేజ్ సెక్రటరీలు పిఎం కిసాన్ ఈ-కెవైసి అథెంటికేషన్ పనులు పూర్తి చేయాలన్నారు. జగనన్న ఆసరా పథకాల ద్వారా రైతులకు మంజూరు చేసిన పశువుల నుంచి సేకరించిన పాలను పలు జిల్లాలో ఏర్పాటు చేసిన అమూల్ కేంద్రాలకు అనుసంధానం చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. డాక్టరు వైఎస్సార్ పశు సంచార వాహనాల ద్వారా గ్రామాలలోని పశువులకు ఎటువంటి అనారోగ్య సమస్యలు వచ్చిన టోల్ ఫ్రీ నెంబర్ 1962కు ఫోన్ చేయడం ద్వారా మెరుగైన సేవలు అందజేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డా.జి.సృజన, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్షతో పేద ప్రజల మోహంలో ఆనందం

నంద్యాల, జూలై 6, ప్రభాతవార్తః రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష పథకం ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజల్లో ఆనందం తొనికిసలాడుతందని వారికి రావాల్సిన సర్టిఫికెట్లను ఎలాంటి రుసుం లేకుండా వారి ఇంటివద్దకే అందించే ఈ వినూత్న పథకానికి ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టడం అభినందించదగ్గ విషయమని నంద్యాల ఎంపిడిఓ సుగుణ శ్రీ పేర్కొన్నారు. గురువారం నంద్యాల మండలంలోని చాబోలు, బిళ్లలాపురం గ్రామంలో జగనన్న సురక్ష పథకం ద్వారా సర్టిఫికెట్ల ప్రధాన కార్యక్రమం చేపట్టారు. గ్రామంలోని ప్రజాప్రతినిధులు, సర్పంచ్, ఎంపిటిసి వైసీపీ నాయకుల సమక్షంలో ఈధృవపత్రాలు పంపిణి చేపట్టారు. సుమారుగా 305 ధృవీకరణ ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్లతో పాటు అధార్ అప్డేషన్, పెన్షన్ల ప్రక్రియకు సంబంధించిన జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. మండలంలో రెండు టీమ్లు జగనన్న సురక్ష పథకంలో పనిచేస్తున్నాయన్నారు. ఈనెల 11వ తేదిన అయ్యల్లూరు-1 సచివాలయంలో పుసులూరులోను, 13న అయ్యలూరు-2 సచివాలయం, మిట్నాల-2 సచివాలయం, 15న పెద్ద కొట్టాల పాండురంగాపురం గ్రామాల్లో, 18న పోలూరు, కొత్తపల్లె-1 సచివాలయంలో, 20 రాయమాల్పురం, కొత్తపల్లె-2 సచివాలయాల్లో 22న పులిమద్ది గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష పథకం ప్రోగ్రామ్ నిర్వహిస్తున్నట్లు సిబ్బంది అప్రమత్తంగా ఉండి అయా గ్రామాల్లో వారికి రావాల్సిన సర్టిఫికెట్లను పంపిణికి రంగం సిద్దం చేయాలని ఆమె అదేశించారు.

## చేతివృత్తి దారుల సంక్షేమానికి నిధులు కేటాయించాలి

నంద్యాల టెక్కె, జూలై 6, ప్రభాతవార్తః రాష్ట్రంలోని చేతివృత్తి దారులకు వారి సంక్షేమం కోసం 25 శాతం నిధులు కేటాయించి చేతివృత్తి దారుల వృత్తులను పరిరక్షించాలని చేతివృత్తి దారుల సమాఖ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు డిమాండ్ చేశారు. ఈసందర్భంగా నంద్యాల పట్టణంలోని స్వామిరెడ్డి భవన్లో జిల్లా అధ్యక్షులు బి చిన్నసుబ్బయ్య అధ్యక్షత ఏర్పాటు చేసిన సమావేశంలో రామాంజనేయులు మాట్లాడుతూవ ఎన్నికల సందర్భంగా చేతి వృత్తిదారులకు మోసపు వాగ్దానాలు చేసి మాయమాటలు చెప్పి మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి మోసపుచ్చారన్నారు. ఎంతో అర్భాటంగా 56 కుల చేతివృత్తి దారుల కార్పొరేషన్లు ఏర్పాటు చేసి వాటికి నిధులు కేటాయించకుండానే కాలపరిమితి ముగిసిందన్నారు. గతంలో ఇచ్చిన విధంగా ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీ కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇవ్వకపోవడంతో అధునిక యంత్రాలను కొనుగోలు చేయలేని దుస్థితిలో చేతివృత్తిదారులు ఉన్నారని ఆయన పేర్కొన్నారు. ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న చేతివృత్తి దారుల సంక్షేమం కోసం సబ్ప్లాన్ ద్వారా 25 శాతం నిధులను రాష్ట్ర బడ్జెట్లో కేటాయించి వారిని అదుకోవాలని ఆయన కోరారు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె భాస్కర్, వ్యకాస జిల్లా అధ్యక్షులు సుబ్బరాయుడు, సమితి సభ్యులు సుబ్బారెడ్డి, శివనాగయ్య, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## దళిత మహిళా సర్పంచ్కు అవమానం

:- గ్రామ అభివృద్దిపై సంతలో సిద్దమా..టిడిపి..

మద్దికెర, జూలై 6, ప్రభాతవార్త : బుడుముకాయల దొంగ ఎవరు అంటే భుజాలు ఎగిరేసే పార్టీ వైఎస్సార్ది అని ఆ పార్టీలో ఉన్నటువంటి నాయకులు మతిభ్రమించి మాట్లాడుతున్నారని గ్రామ సంత రోజు మేము చేసిన అభివృద్దిపై సవాల్కు సిద్దమా అని టిడిపి జిల్లా పార్లమెంట్ కార్యదర్శి గూడూరు ధనుంజయుడు వైసిపి నాయకులకు సవాల్ విసిరారు. గురువారం ఆయన తన స్వగృహంలో విలేకర్లతో మాట్లాడుతూ బస్సుయాత్రతోనే మా బలమేమిటో నిరూపించి మీరు చేస్తున్న అన్యాయాలను, అక్రమాలను వేలు ఎత్తి చూపించినందుకు జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. గ్రామ ప్రథమ పౌరులైనటువంటి దళిత మహిళ గ్రామ సర్పంచ్ పేరు శిలాఫలకంపై ముద్రించకపోవడం వైసిపికి సిగ్గుచేటని విద్యుత్ శాఖలో ఉద్యోగాల పేరుతో లక్షలు దోచుకుని దాచుకున్నది మీరు కాదా..!టిడిపి హయాంలో వైసిపిలో ఉన్న నిరుపేదలకు కూడా పట్టాలు ఇవ్వాలని..రైల్వే స్టేషన్లో అడిగింది మీరు కాదా..నేడు ఒకటిన్నర సెంటు ఇంటి స్థలం కోసం రూ.30వేలు ప్రతి నిరుపేద నుండి లంచం అందుకుంటున్నారన్నారు. పేదల బియ్యాన్ని వైసిపి పార్టీ నాయకులే దర్జాగా వ్యాపారం చేస్తూ పట్టుబడిన సంఘటన ఉందన్నారు. టిడిపి హయాంలో మద్దమ్మకుంటకు రూ.2కోట్ల20లక్షలు వెచ్చించి నీరు తెస్తే కేవలం రూ.30లక్షలు వెచ్చించి విద్యుత్ తెచ్చిన మీరు మద్దమ్మ కుంటకు నీరు తెచ్చిన్నారన్నారు. మీ నాయకుడు రాసిన మట్కా డబ్బులతో హెలికాప్టర్ తిరిగిన సంగతి కూడా ప్రజలకు తెలుసునన్నారు. ఇసుక ట్రాక్టర్కి వెయ్యి రూ.1000లు వసూలు చేస్తున్నట్లు స్వయాన వైసిపి నాయకులే తెలిపారు. మొలగవల్లి రోడ్డును వైసిపి నాయకుడే దున్నుకుని దోచుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. టిడిపి హయాంలో వేసిన రోడ్లు చెక్కు చెదరలేదన్నారు. వైసిపిలో నిన్నమొన్నటి వరకు వేసిన రోడ్డు చాలా చీలికలు ఏర్పడ్డాయన్నారు. నాడు ఉప ముఖ్యమంత్రి కెఈ కృష్ణమూర్తి రాష్ట్రానికి పనిచేసి అభివృద్ది పరిచారన్నారు. త్వరలో సైకో పాలనకు స్వస్తి చెప్పి సైకిల్ పాలనకు స్వాగతం చెప్పేందుకు ప్రజలు సిద్దమయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో ఆవుల పెద్దన్న,పెద్ద ఈరన్న, శివప్రసాద్, ఆనంద్, వీరేష్ తదితరులున్నారు.

## టిడిపి జిల్లా అధ్యక్షుడిగా
## బిటి నాయుడును నియమించడం హర్షణీయం

ఆదోని, జూలై 6, ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులుగా బిటి నాయుడును నియమించడం హర్షణీయమని తెదేపా లీగల్ సెల్ నాయకుడు వీరన్ననాయుడు అన్నారు. తెదేపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు చేపట్టిన బస్సుయాత్ర గురువారం ఆదోనికి చేరుకుంది. ఈ బస్సుయాత్రలో టిడిపి జిల్లా అధ్యక్షులు బిటి నాయుడు,టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల జయసూర్యప్రకాష్రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఇంచార్జ్ మీనాక్షినాయుడు, కెఈ ప్రభాకర్, సీనియర్ నాయకులు ఉమాపతినాయుడులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెదేపా లీగల్ సెల్ నాయకుడు వీరన్ననాయుడుతో పాటు సీనియర్ న్యాయవాదులు వైఆర్ మల్లికార్జున, జె వెంకటేశ్వర్లు, తాయన్న, అబ్దుల్ అన్సారీ, నాగేంద్రయ్య, పి రాజేంద్రప్రసాద్తో పాటు జూనియర్ న్యాయవాదులు బిటి నాయుడును కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెదేపా లీగల్ సెల్ నాయకుడు వీరన్ననాయుడు మాట్లాడుతూ బిటి నాయుడును తెదేపా కర్నూలు జిల్లా ఇంచార్జ్గా నియమించినందుకు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, రాష్ట్ర తెదేపా అధ్యక్షులు అచ్చెన్నాయుడులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాయలసీమలోని బిసిలు, వాల్మీకులకు ఖచ్చితంగా తెదేపాలో న్యాయం జరుగుతుందని నమ్ముతున్నామన్నారు. తెదేపా అధినేత చంద్రబాబు బిసిలకు ప్రాధాన్యత కల్పిస్తున్నారని ఇది శుభపరిణామమన్నారు. రాయలసీమలో దామాష నిష్పత్తి ప్రకారం వైసిపి పార్టీ కన్నా ముందంజలో టిడిపి పార్టీ ఎమ్మెల్యే, ఎంపి సీట్లు బిసిలకు కేటాయిస్తుందని తెలిపారు. అదేవిధంగా ఆలూరు నియోజకవర్గం నుండి తెదేపా తరుపున పోటీకి సిద్దంగా ఉన్నట్లు వీరన్ననాయుడు తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తనకు అవకాశం కల్పిస్తే వైసిపి పార్టీ నుండి మంత్రి జయరాం, కప్పట్రాళ్ల బొజ్జమ్మలను ఎదుర్కొని తెదేపా జెండాను ఆలూరు గడ్డపై ఎగురవేసి వాల్మీకుల సత్తా ఏమిటో చూపుతామన్నారు. ఇందుకు టిడిపి జిల్లా అధ్యక్షులు బిటి నాయుడు సహకారం అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## కౌలురైతులకు కౌలుగుర్తింపు కార్డులు పంపిణీ
## : తహశీల్దార్ భారతి

పగిడ్యాల, జూన్ 21, ప్రభాతవార్త : కౌలు రైతులకు కౌలు గుర్తింపు కార్డులను తహశీల్దార్ భారతి బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ భారతి మాట్లాడుతూ కౌలు గుర్తింపు కార్డులు ఉన్న కౌలురైతులు పంటసాగుచేసినష్టం జరిగితే పంట నష్టపరిహారం పొందవచ్చన్నారు. అదేవిధంగా సబ్సిడికి విత్తనాలు, మందులు, బ్యాంకు నుండి రుణం పొందవచ్చన్నారు. కౌలురైతులకు ఇచ్చిన కౌలు గుర్తింపుకార్డు ఒక సంవత్సరం వరకు వినియోగించుకునే అవకాశంవుటుందన్నారు. రైతు పట్టాపొలం మళ్లికౌలుకు తీసుకున్నట్లైతే కౌలు రైతులు రెన్యూవల్ చేయించుకుంటే ప్రభుత్వం నుండి సబ్సిడి విత్తనాలు, మందులు, బ్యాంకు రుణంపొందవచ్చాన్నారు. కౌలు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనీ తహశీల్దార్ భారతి అనా న్నరు. ఈకార్యక్రమంలో సర్పంచ్ పెరుమాల శేషన్న, విఆర్ఓ నాగన్న, వెంకటస్వామి, నర్సింహా, కౌలు రైతులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సెంటర్లను తనిఖీ
## చేసిన ఆహారభద్ర చైర్మన్

మహానంది, జూలై 6, ప్రభాతవార్తః మహానంది మండలంలోని గాజులపల్లె గ్రామంలో అంగన్వాడీ సెంటర్ను ప్రాథమిక పాఠశాలను అకస్మిక తనిఖీచేసిన ఆహారభద్రత చైర్మన్ విజయప్రతాపరెడ్డి. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని అంగన్వాడీ సెంటర్లలో మెను ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందజేయాలన్నారు. ఏపీ మోడల్ స్కూల్ నందు వంటగదిని పరిశీలించారు. విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల హాజరుఅంగన్వాడీ సెంటర్లలోపౌష్టికాహారం అందిస్తున్నరికార్డులను పరిశీలించారు.

## జగనన్న సురక్ష సమస్యల పరిష్కారినికి వేదిక

కొత్తపల్లి, జూలై 6, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారానికి చేపట్టిన జగనన్న సురక్ష ఒక వేదిక లాంటిదని మండల జడ్పీటిసి సోమల సుధాకర్రెడ్డి తెలిపారు. గురువారం మండల పరిధిలోని నందికుంట గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటిసి మాట్లాడుతు జగనన్న సురక్ష ద్వారా సర్వీసు చార్జీలు లేకుండ అర్హులైన వారికి 11 సేవలు పరిష్కారించి వెంటనే సర్టిఫికెట్లు ఇవ్వడం జరుగుతుందని ప్రజలు మీ ముంగిటకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.డి.ఓ.మేరీ, తహసిల్దార్ చంద్రశేఖర్నాయక్, ఎం.పి.పి. కుసుమలత, సొసైటి చైర్మన్ గౌరు జనార్ధన్రెడ్డి, ఉపాధ్యక్షులు సింగారం రంగాఆ, సచివాలయాల మండల కన్వీనర్ నాగలక్ష్మిరెడ్డి, నందికుంట సర్పంచ్ నారాయణరెడ్డి, దుద్యాల సర్పంచ్ సిహెచ్ రమేష్, సచివాలయాల సిబ్బంది, వాలెంటీర్లు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు

హొలహర్వి, జూలై 6, ప్రభాతవార్త : గ్రామాల్లో అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని ఎంపిడిఓ ఆంటోని, తహశీల్దార్ మల్లికార్జునస్వామిలు అన్నారు. గురువారం మండలంలో చింతకుంట, గూళ్యం గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లోని సమస్యలపై ప్రజలతో సమీక్షించారు. గ్రామాల్లో సమస్యలు ఏవైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వారు ప్రజలను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులై ఉండి సంక్షేమ పథకాలు అందకుంటే అలాంటి వారు తమ దృష్టికి తీసుకురావాలని వారు కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన నిరుపేదలకు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా అర్హులైన వారికి కుల, నివాస, ఆదాయ తదితర ధృవపత్రాలను ఉచితంగా అందచేయడం జరుగుతుందని వారు తెలిపారు. అంతేకాకుండ కుటుంబ సభ్యుల వివరాలను జగనన్న సురక్ష యాప్లో నమోదు చేసి సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తామని వారు తెలిపారు. కావున ప్రతిఒక్కరు జగనన్న సురక్ష పథకం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నాగేంద్ర, సర్పంచ్ ఉలిగమ్మ, ఈఓపిఆర్డి మల్లికార్జున, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, విఆర్ఓ నాగేష్, వైసిపి నాయకులు శివలింగ, బజారప్ప, బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

## మసీదుల అభివృద్దికి తోడ్పాటు అందించాలి

ఆదోని, జూలై 6, ప్రభాతవార్త : పట్టణంలో ఉన్న మసీదుల అభివృద్దికి తోడ్పాటు అందించాలని ముస్లిం మైనార్టీ నాయకుడు నథాడ్ ఇస్మాయిల్ అన్నారు. గురువారం జిల్లా వక్ఫ్బోర్డు చైర్మన్ నియాజ్ అహ్మద్, సభ్యులు అమాన్, అంబ్దు, కౌన్సిలర్ రహీంలు ఇమామ్ కాశీం మసీదును సందర్శించారు. వీరిని నథాడ్ ఇస్మాయిల్ శాలువాతో సత్కరించి సన్మానించారు. ఇమామ్ కాశీం మసీదు అభివృద్ది కొరకు రూ.15లక్షలు నిధులు మంజూరు చేయాలని ఇమామ్ కాశీం ప్రెసిడెంట్ నథాడ్ ఇస్మాయిల్తో పాటు సెక్రటరీ అన్వర్సాబ్, క్యాషియర్ మహబూబ్భాషాలు కోరారు. ఇందుకు వక్ఫ్బోర్డు కమిటీ చైర్మన్ సానుకూలంగా స్పందించినట్లు నథాడ్ ఇస్మాయిల్ తెలిపారు. అలాగే పట్టణంలో డిగ్రీ కాలేజీ, ఐటిఐ కాలేజీలు మంజూరు చేసినందుకు ఇమామ్ కాశీం మసీదు తరుపున సిఎం జగన్కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## నందికొట్కూరు సర్కిల్పై పోలీసు బాస్ ప్రత్యేక దృష్టి

నందికొట్కూరు, జూలై 6, ప్రభాతవార్త: నందికొట్కూరు సర్కిల్పై పోలీసు బిగ్బాస్ ప్రత్యేక దృష్టి పెట్టినట్లుగా సమాచారం గత కొద్ది రోజులుగా నందికొట్కూరుకు చెందిన ఇద్దరు సిఐలు సర్కిల్ పరిధిలోని ఆయా మండలాల ఎస్సైలు బదిలి కానున్నట్లు ముమ్మర ప్రచారం జరుగుతోంది. పోలీసు అధికారులు ఏ పనిచేసిన ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్, శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి ముద్ర వేయడంతో వారు చేయాల్సిన పనులు స్వేచ్ఛగా చేయలేని పరిస్థితిల్లో పోలీసు అధికారులు ఉన్నట్లు కనపడుతోంది. ముఖ్యంగా పోలీసు డిపార్ట్మెంట్లో సిఐలు, ఎస్సైలు మధ్య సఖ్యత లేక పోవడంతో ఇలాంటి సమస్యలకు అగ్నికి ఆజ్యం పోసినట్లుగా పరిస్థితులను బట్టి చూస్తే అర్థం అవుతుంది. వీరి వ్యవహారం తరుచుగా తెరపైకి రావడం, రాజకీయ జోక్యం మితిమీరడంతో సర్కిల్లోని చాల వరకు పోలీసు అధికారులకు స్థానభ్రంశం కలుగుతున్నట్లుగా విశ్వనీయ సమాచారం. త్వరలో జరిగే పోలీసుల బదిలీల వేటు వీరిపై పడనున్నట్లు పోలీసు వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

## ఉపాధ్యాయుల దొడ్డదారి బదిలీలు ఆపాలి

నంద్యాల విద్య, జూలై 6, ప్రభాతవార్తః ఉపాధ్యాయ బదిలీల్లో కౌన్సిలింగ్కు ఎక్కువస్థానాలు బ్లాక్చేయడం ద్వారా ప్రభుత్వం దొడ్డదారిన బదిలీలుచేపట్టెందుకు రంగం సిద్దం చేసిందని ఈ దుర్మార్గమైన చర్యలు ఎస్టీయు సంఘ పక్షాన వ్యతిరేకిస్తున్నామని ఎస్టీయు జిల్లా అధ్యక్షులు అజామ్బేగ్ పేర్కొన్నారు. గురువారం ఎస్టీయు భవన్లో ఉపాధ్యాయులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. బదిలీ కారణంగా కొత్త పోస్టులను ధృవీకరిస్తు పాఠశాల విద్యాశాఖ అధికారులు సంబంధిత ట్రెజరీ అధికారులకు ఇవ్వని కారణంగా జూన్ నెల జీతాలు తీసుకోలేకపోయాని ఈనెల 12 లోపల జీతాల బిల్లులు చేసుకోవడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీర్చుటకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కోరారు. ఉపాధ్యాయులపై అధికభారంతో వివిధ యాప్లను పెట్టి విద్యాబోధనకు అటంకం కలుగుతుందన్నారు. ప్రాథమిక విద్యావ్యవస్థను బలోపేతం చేయాలని నూతన విద్యావిధానం పేరుతో 3,4,5 తరగతులను ఉన్నత పాఠశాలల్లో విలీనం చేయడం తగదన్నారు. రాష్ట్ర కౌన్సిలర్ నాగరాజు, జానకిరాముడు, చంద్రమౌళి, రాంప్రసాద్, మద్దిలేటి, రమేష్, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ పోస్టు మాస్టర్గా మోహాన్రావు

నందికొట్కూరు, జూలై 4, ప్రభాతవార్త: నందికొట్కూరు పట్టణ బజారు పోస్టు మాస్టర్గా మోహాన్రావు గురువారం పదవి భాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న నరేష్కుమార్ ఆత్మకూరుకు బదిలికావడంతో అక్కడ పనిచేస్తున్న మోహాన్రావు ఇక్కడికి బదిలిపై వచ్చారు. పాతనూతన అధికార్లకు కార్యాలయ సిబ్బంది, ఆర్.డి.ఏజెంట్లు ఇరువురిని ఘనంగా సన్మానించారు. ఈ సంధర్భగా వారు మాట్లాడుతు తపాలశాఖలో పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, ప్రైవేట్ సంస్థల్లో ప్రజలు పెట్టుబడులు పెట్టి మోసపోవద్దు అని తపాల శాఖలో పొదుపు చేసుకొని మీ ఉజ్వల, ఆర్థిక భవిషత్తుకు పునాది వేసుకోవాలని ఖాతాదారులకు సూచించారు. సిబ్బంది, ఆర్.డి.ఏజెంట్లు సుధాకర్, క్రిష్టారెడ్డి, పి.రహీం, ప్రసాద్, మద్దిలేటి, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తుకు గ్యారెంటీ యాత్రలో తెదేపా నాయకులు

ఆదోని, జూలై 6, ప్రభాతవార్త : రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రం మొత్తం భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్యయాత్ర చేపట్టారు. అందులో భాగంగా గురువారం బస్సు యాత్ర ఆదోని నియోజకవర్గానికి చేరుకుంది. చైతన్యయాత్రలో తెదేపా సీనియర్ నాయకులు మాజీ మార్కెట్యార్డు చైర్మన్ మదిరె భాస్కర్రెడ్డి, తెదేపా మాజీ ఇంచార్జ్ గుడిసె కృష్ణమ్మ, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు మాన్వి దేవేంద్రప్ప, పట్టణ ముస్లిం మైనార్టీ నాయకులు సాదీరఫూఫ్, సాంబగల్ ఫక్రుద్దీన్, బసాపురం రామస్వామి, ఉమ్మిసలీం, బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడిసె శ్రీరాములు, వడ్డేమాన్ గోపాల్, మాజీ ఎంపిపి మురళీ, రామచంద్రప్ప, నారాయణపురం మాజీ సర్పంచ్ కారుమంచప్ప, షేక్షావలి, శ్రీనివాసులు, సోమశేఖర్రెడ్డి, సాదిక్వలి, రాముడు, మల్లేష్, భరత్, వీరేష్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## పండ్ల మొక్కల తోనే రైతు మేలు

గోనెగండ్ల జూలై 6 ప్రభాతవార్త : రైతులు ఆర్థికంగా ఎదగాలంటే తప్పని సరిగా ప్రతి రైతు పండ్ల చెట్లను సాగు చేసుకోవాలని ఉపాధి పథకం ఈసీ ఉస్మాన్బాషా కోరారు. వర్షాకాలం కావడంతో పండ్ల చెట్లను పంపిణీ చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. గురువారం గోనెగండ్ల మండలంలోని రైతులకు పంపిణీ చేసేందుకు గాను 4000 కొబ్బరి చెట్ల వచ్చాయి. దీంతో మండల సిబ్బంది పలు గ్రామల రైతలను పిలిపించి వారికి కొబ్బరి చెట్లను పంపిణీ చేశారు. రైతులు వీటిని తమ పొలాలలో వేసుకొవాలని కోరారు. ఈకార్యక్రమంలో అలువాల సర్పంచ్ బాషా, ఉపాధి సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## కల్తీ విత్తనాలు అమ్మకం జరిపితే కఠిన చర్యలు

గోనెగండ్ల జూలై 6 ప్రభాతవార్త : విత్తనాదుఖానదారులు రైతులకు కల్తీ విత్తనాలు అమ్మితే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ వరలక్ష్మి అన్నారు. గురువారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని విత్తనాల దుఖానాలను జేడీ వరలక్ష్మి, ఏడీఏ ఖాద్రీ, ఏవో హేమలత తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జేడీ మాట్లాడుతూ రైతులు లూజ్ విత్తనాలను కొనరాదని అలా అమ్మకాలు జరిపేవారి సమాచారం మాకు అందించాలని కోరారు. దుఖానాలలో విత్తనాలు కొన్న తరువాత బిల్లు తప్పని సరిగా రైతు ఉంచుకోవాలని విత్తనాల వల్ల రైతుకు నష్టం జరిగితే తగు చర్యలు తీసుకునెందుకు బిల్లు ఎంతో ఉపమోగపడుతుందన్నారు. కల్తీ విత్తనాల వ్యాపారం చేసేవారి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామన్నారు.

## గాడిద పాలు లీటరు రూ.3వేలు

-కర్ణాటక, తెలంగాణ, మహారాష్ట్ర నుంచి గాడిద పాలు వ్యాపారులు

-పిల్లల దగ్గు, ఆయాసం, ఆకలి మందగించిన దానికి దివ్యౌషధం

గోనెగండ్ల జూలై 6 ప్రభాతవార్త : గాడిద పాలు పిల్లలకు దివ్యౌషధం లాంటింది. ఈపాలు 50ఎంఎల్లు పిల్లలకు తాపితే దగ్గు, ఆయాసం, ఆకలి మందగించిన పలువ్యాధులు నయమవుతాయని గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల్లో నమ్మకం. దీంతో గాడిద పాలకు భలే గిరాకీ ఉంది. 50ఎమ్ఎల్ పాలు రూ.100 నుంచి రూ.150పలుకుంది. గత రెండు రోజులుగా గోనెగండ్ల మండలంలో కర్ణాటక, తెలంగాణ, మహారాష్ట్ర ప్రాంతాలకు చెందిన గాడిద పాల వ్యాపారులు తిరుగుతూ చిన్నపిల్లలు ఉన్న ఇండ్ల దగ్గర గాడిద పాల వ్యాపార ం చేస్తున్నారు. వారు అమ్మే లెక్కన లీటర్ గాడిద పాలు రూ.3వేలు పలుకుతుంది. ఈ సందర్భంగా మహారాష్ట్రకు చెందిన గాడిద యజమాని నాయక్ మాట్లాడుతూ ఈ పాలు చిన్నపిల్లలకు ఎంతో ఆరోగ్యాన్ని స్తాయని ఒక్కగాడిద రోజుకు 200ఎంఎల్ నుంచి 250 ఎ ంఎల్ పాలు ఇస్తాయని తెలిపారు. గోనెగండ్ల మండలంలోని పలు గ్రామాలకు కర్ణాటక, తెలంగాణ, మహారాష్ట్రలకు చెందిన దాదాపు కొంత మంది మహిళలు, పురుషులు వచ్చి గాడిద పాల వ్యాపారం చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## అధికారుల పై మండిపడ్డ ఎంపిపి చల్లా రాజశేఖర్రెడ్డి

అవుకు, జూలై 6, ప్రభాతవార్త: అవుకు మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమం నందు కొందరు వ్యక్తులు తమ వ్యక్తిగత అసూయ ద్వేషాలతో అసభ్యంగా అపబద్ధపు ఆరోపణలతో ఇష్టానుసారంగా సంస్కారం లేకుండా మాట్లాడుతుంటే కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు మౌనంగా ఉండడం పట్ల అవుకు మండల పరిషత్ అధ్యక్షులు చల్లా రాజశేఖర్రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. గ్రామాల ప్రశాంతతకు భంగం కలిగిస్తున్నట్లు ప్రవర్తిసున్నా వారిని అడ్డుకోకపోవడం దురదృష్టకరమని ఆయన తెలియజేశారు. ముఖ్యమ ంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి మానవత ధృక్పథంతో ప్రజా సమస్యలను తీర్చడానికి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని కాని ఇటువంటి గొప్ప కార్యక్రమంలో కొందరు వ్యక్తులు వచ్చి తమ ఇష్టారీతిన మాట్లాడుతుంటే జగనన్న సురక్ష కార్యక్రమం కాస్త కక్షలు పెంచే విధంగా తయారవుతుందని ఆయన తెలియజేశారు. దీనిని తీవ్రంగా ఖండిస్తూ సదరు వ్యక్తుల పై తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతూ భవిష్యత్తులో ఇటువంటి దురదృష్టకరమైన సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అధికారులను కోరారు. లేకపోతే ప్రభుత్వం చేపట్టిన గొప్ప కార్యక్రమం యొక్క లక్ష్యం దెబ్బతింటుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సంక్షేమం, అభివృద్ధి అనే చక్రాలతో ప్రభుత్వ రథం సాగుతుంటే కొందరు వ్యక్తులు అడ్డుతగలడం చాలా ఆవేదన కలిగిస్తుందని ఆయన తెలియజేశారు.

## ప్రజలకు సత్వర సేవలు

చాగలమర్రి, జూలై 6, ప్రభాతవార్త: జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు అవసరమైన సేవలను సత్వరం అందిస్తున్నట్లు పెద్దబోధనం సర్పంచ్ శివమ్మ, చిన్నబోధనం సర్పంచ్ యామ నర్సమ్మలు తెలిపారు. పెద్దబోధనం సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి సురక్ష కార్యక్రమం ద్వారా 11 రకాల ధృవపత్రాలతోపాటు ఆధార్కు సంబంధించిన మార్పులు, చేర్పులను ఉచితంగా అందిస్తున్నరన్నారు. అలాగే 300 మంది దరఖాస్తుదారులకు వివిధ రకాల ధృవపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి నరసింహులు, ఎంపిడివో మహబూబ్ దౌలా, ఈఓఆర్డీ సుదర్శన్రావు, పంచాయతీ కార్యదర్శి సబియా, వైసీపీ నాయకులు చిన్ననాయుడు, మాజీ సర్పంచ్ రమణారెడ్డి, వెంకట్రామిరెడ్డి, సంజీవరెడ్డి, నరసింహారెడ్డి, బాలకృష్ణారెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వైద్యునిగా ఉత్తమ సేవలు అందించిన డా .మృతికి ఐఎంఏ నివాళ్లు

నంద్యాల హాస్పటల్, జూలై 6, ప్రభాతవార్తః నాలుగు దశాబ్దాలుగా ప్రైవేట్ వైద్యులుగా నూనెపల్లెలో పేద ప్రజలకు వైద్య సేవలు అందించి అకస్మికంగా మృతిచెందిన డా.గెలివి సుబ్రమణ్యం సేవలు కొనియాడుతూ రాష్ట్ర ఐఎంఏ అద్యక్షులు డా.రవికృష్ణ, నంద్యాల జిల్లా అధ్యక్షులు డా.జప్రుల్లా అద్వర్యంలో సంతాప సభ కార్యక్రమం నిర్వహించారు. డాక్టరుగా వైద్యసేవలు అందిస్తున్న గెలివి సుబ్రమణ్యం సాయిబాబా దేవాలంలోని వాసవీ వృద్దాశ్రమంలో కూడ ఉత్తమ సేవలు అందిచారని పేర్కొన్నారు. సౌమ్యతకు, సేవా తత్పరతకు, సహృదయతకు స్నేహశీలతకు ప్రతిగా నిలిచిన వ్యక్తికి ఘనంగా నివాళ్లు అర్పించారు. డా.సోదరుడు డా.గెలివి సహదేవుడు, సహచర వైద్యులు డా.మధుసూధన్రావు, చంద్రశేఖర్, సాయికృష్ణ, రాజశేఖర్, లక్ష్మీసౌజన్య, మధుసూధన్రెడ్డి, అనిల్ తదితరులు ఆయన సేవలు కొనియాడారు.

## ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

-ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్రెడ్డి



పాణ్యం, జూలై 6, ప్రభాతవార్తః అన్ని వర్గాల సంక్షేమమే వైకాపా ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్రెడ్డి పేర్కొన్నారు. గురువారం మేజర్ పంచాయితీ పాణ్యం గ్రామంలో సర్పంచ్ మేకల పల్లవి, ఎంపీపీ వుశేన్బీ అధ్వర్యంలో గడప గడప కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గడప గడపకు వెళ్లి లబ్దిదారులకు పథకాలు వస్తున్నాయా లేవా అని అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో ప్రతి ఇంటికి సంక్షమ పథకాలు అందిస్తున్న ఘనత వైసీపీ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ఏవరికైనా జగనన్న ఇల్లు, పెన్షన్ అర్హులై ఉండి రాని యెడల స్థానిక సచివాలయం వద్దకు వెళ్లి దరఖాస్తు చేసుకుంటే తక్షణమే వారికి మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ పాలం చంద్రశేఖర్రెడ్డి, మాజీ జడ్పీటిసి సూర్యనారాయణరెడ్డి, చందమామ హోటల్ బాబు, రాజా వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రికెట్ క్రీడాకారుల ప్రతిభను వెలికితీయడానికే
## లక్ష్యంతోనే క్రికెట్ బ్యాట్ల పంపిణీ - కాటసాని ఓబుళరెడ్డి

బనగానపల్లె, జూలై 6, ప్రభాతవార్త: బనగానపల్లె పట్టణంలోని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్వగృహం నందు ఆయన కుమారుడు బనగానపల్లె నియోజకవర్గం వైఎస్సార్సీపీ యువనాయకులు కాటసాని ఓబుళరెడ్డి ఆధ్వర్యంలో క్రికెట్ క్రీడాకారులకు క్రికెట్ బ్యాట్లను అందజేశారు. ఈ సందర్భంగా కాటసాని ఓబుళరెడ్డి మాట్లాడుతూ తన అన్నగారు స్వర్గీయ కాటసాని నాగార్జునరెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎనో న్ సేవా కార్యక్రమాలతోపాటు క్రీడా కార్య క్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అందులో భాగంగానే క్రికెట్ క్రీడల్లో మరింత ఆసక్తి చూపించి వారి ప్రతిభను వెలికితీయాలనే లక్ష్యంతోనే ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మైనార్టీ యువనాయకులు అత్తార్ అఖిల్ హుస్సేన్, కటికవానికుంట మోహన్రెడ్డి, కాటసాని ఓబుళరెడ్డి యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## రూ.2.8లక్షల విలువైన పురుగు మందుల విక్రయాల నిలిపివేత

ఫోటోరైటప్:6బిపిఎల్03: షాపును తనిఖీ చేస్తున్న ఏవో

చాగలమర్రి, జూలై6, ప్రభాతవార్త: చాగలమర్రి పట్టణంలోని చింతచెరువు రస్తాలో శ్రీ సాయి శ్రీనివాస ట్రేడర్స్ పురుగు మందుల దుకాణాన్ని మండల వ్యవసాయాధికారి రంగనేతాజీ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణంలోని బిల్లు పుస్తకాలు, స్టాక్ను పరిశీలించి సరైన పత్రాలు, బిల్లులు లేని కారణంగా దుకాణంలోని రూ.2.8లక్షల విలువైన పురుగు మందుల విక్రయాలను నిలిపివేయడం జరిగిందని తెలిపారు. సరైన పత్రాలను అందజేసే వరకు మందుల వి క్రయాలను నిలిపివేశామన్నారు. పురుగు మందుల దుకాణాల యజమానులు సరైన ధృవపత్రాలు ఉంచుకుని వ్యాపారం నిర్వహించుకోవాలని లేనిపక్షంలో చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## బడి బయటి పిల్లలను బడిలో చేర్చండి..

(మొదటి పేజీ తరువాయి ) : బడి బయట విద్యార్థుల సంఖ్య ఎక్కువ ఉందని యాక్షన్ ప్లాన్ రూపొందించుకొని సోమవారం నాటికి బడి బయట విద్యార్థులను పాఠశాలల్లో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని, అందుకు సంబంధించిన బాధ్యత విద్యాశాఖ అధికారులదే అని డీఈవో రంగారెడ్డి, సంబంధిత మండల విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. 10వ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులు కర్నూలు జిల్లాలో 8,786 మంది ఉన్నారని, విద్యార్థులతో, తల్లిదండ్రులతో మాట్లాడి కౌన్సెలింగ్ నిర్వహించి ఫెయిల్ అయిన విద్యార్థులను మరల తిరిగి పాఠశాలల్లో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని, వారిని మరల తిరిగి పాఠశాలల్లో చేర్పించకుంటే అబ్బాయిలను అయితే కార్మికులుగా, అమ్మాయిలను అయితే బాల్య వివాహాలు చేస్తారని అటువంటి పరిస్థితి రాకుండా ఫెయిల్ అయిన విద్యార్థులందర్నీ పాఠశాలలో చేర్పించే విధంగా చూడాలని డీఈవో ని ఆదేశించారు. కార్యక్రమంలో డిఈఓ రంగారెడ్డి, సర్వ శిక్ష అభియాన్ పిఓ వేణుగోపాల్, మండల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు

## 'జగనన్న సురక్ష' పారదర్శక పాలనకు నిదర్శనం..

(మొదటి పేజీ తరువాయి ) : వారధులుగా గ్రామ వాలంటీర్లను ఏర్పాటు చేసి వారి పరిధిలోని అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సాయం అందేలా చేస్తున్నారన్నారు.. వారం రోజుల పాటు సచివాలయ కార్యదర్శులు, వాలంటరీలు, గృహ సారథులు, కన్వీనర్ల సాయంతో ఇంటింటి సర్వేను నిర్వహిస్తూ, ప్రజల అవసరాలను తెలుసుకుంటున్నట్లు వెల్లడించారు.. కార్యక్రమ లక్ష్యాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవలసిన అవసరం ఉందని, సరైన ధ్రువీకరణ పత్రాలు లేక సంక్షేమ పథకాలు అందని వారికి లబ్ది చేకూర్చేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.. ఈ జగనన్న సురక్ష ద్వారా ప్రజా సమస్యలను పరిష్కరించి, 11 రకాల ధ్రువీకరణ పత్రాలను పూర్తి ఉచితంగా అందజేయడం జరుగుతోందన్నారు..పార్టీలకతీతంగా పేద ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తున్న జగన్మోహన్రెడ్డిని ఆశీర్వాదించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లవకుశ ఈరన్న, సాగునీటి సంఘం మాజీ అధ్యక్షులు ఆవుల శ్రీనివాసరెడ్డి, ఇంజనీర్లు మల్లికార్జునరెడ్డి, యుగంధర్రెడ్డి, వీరేష్, వైకేపి ఎపియం సత్యమ్మ, ఉపాధి ఏపివో జయరామ్, అంగనవాడీ సూపర్వైజర్లు విజయకుమారి, క్యాతాయిని, వైకాపా సీనియర్ నాయకులు నాడిగేని నరసింహులు, మాణిక్యరాజు, మాజీ జెడ్పిటీ దళవాయి మంగమ్మ, యువ నాయకులు జగదీష్స్వామి, నాడిగేని నాగరాజు, కాంట్రాక్టర్ బసిరెడ్డి, సర్పంచ్లు రామాంజినేయులు కేయినరసింహగౌడ్, కాల్వ లక్ష్మన్న, దొడ్డి నరసన్న, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గ్రామ నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు..

## గంజాయి, గుట్కాలపై పోలీసులు ఉక్కుపాదం

(మొదటి పేజీ తరువాయి ) : కేసులు నమోదుచేసి ముద్దాయిలను అరెస్టుతో పాటు 1.200 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. డోన్ సబ్డివిజన్లో ముగ్గురు ముద్దాయిలు అరెస్టుతో పాటు వారి వద్ద నుంచి గంజాయి, ఇందులో 43 మంది ముద్దాయిలను కనుగోనడం జరిగిందన్నారు. విశాఖ ఏజెన్సీ ప్రాంతాల నుంచి నంద్యాలకు చీకట్లో రవాణా అవుతున్న గంజాయిని పట్టుకున్నట్లు ప్రకటించారు. రూరల్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా చేయుచున్న ముద్దాయిలు ఆకుమల్ల వెంకటలక్ష్మమ్మ పివి నగర్, కూర వెంకటరమణ నర్సిపట్నం, చీకటి వెంకటకుమార్ అహోబిలం, జరపాటి ఖాజా వలి, బైటిపేట నంద్యాల, కుమ్మరి యుగంధర్ వైయస్ నగర్ నంద్యాల, పూల బాలనాగన్న హరిజనపేట నంద్యాల, కాట్రావత్ నాగస్వామి పద్మావతీనగర్ నంద్యాల, వీరిని అరెస్టుచేసినట్లు తెలిపారు. యువతకు చెప్పేది ఏమిటంటే మాధకద్రవ్యాలకు అలవాటుపడితే జీవితం నాశనానికి నాంది అవుతుందన్నారు. చెడు అలవాట్లకు బానిసకాకూడదని పేర్కొన్నారు. తల్లిదండ్రులు బిడ్డలపై నిఘా ఉంచుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు ఎప్పుడోచ్చినా టిడిపి సిద్దంగా ఉంది

కర్నూలు న్యూసిటీ, జూలై 6, ప్రభాతవార్తః ఎన్నికలు ఎప్పుడొచ్చినా రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ విజయం సాధిస్తుందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల నాగేంద్ర అన్నారు. గురువారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ జగన్ ఢిల్లీ పర్యటన కేసుల నుంచి తప్పించుకోవడానికే తనపై కేసులు, వివేకా హత్యకేసు తప్పించుకోవడానికి దాన్ని డైవర్టు చేయడానికే తన అనుకూల మీడియాలో ముందస్తు ఎన్నికలంటూ ప్రచారానికి తెరతీశారని పేర్కొన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా టిడిపి సిద్దంగా ఉందని గెలిచేది టిడిపి మాత్రమే అన్నారు. ఏపీని అప్పుల ఆంధ్రప్రదేశ్గా మార్చిన అర్థిక నేరస్థుడి నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవడానికే ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. ఈసమావేశంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## మహానందీశ్వరుని సన్నిధిలో హాస్యనటుడి పూజలు

మహానంది, జూలై 6, ప్రభాతవార్తః ప్రముఖ శైవక్షేత్రమైన మహానందీశ్వరుని దర్శనార్థం హాస్యనటుడు గుండు సుదర్శన్ వచ్చారు. ఆలయ దర్శనానికి వచ్చిన ఆయనకు ఆలయ అధికారులు స్వాగతం పలికారు. అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అలంకార మండపంలో వేదపండితుల ఆశీర్వచనం స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.

## మహానందీశ్వరుని సన్నిధిలో ఆర్డీటి డైరెక్టరు పూజలు

మహానంది, జూలై 6, ప్రభాతవార్తః ప్రముఖ శైవక్షేత్రమైన మహానందీశ్వరుని దర్శనార్థం ఆర్డీటి డైరెక్టరు విషాఫెర్రర్ వచ్చారు. ఆలయ దర్శనానికి వచ్చిన ఆమెకు ఇఓ చంద్రశేఖర్రెడ్డి స్వాగతం పలికారు. అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలంకార మండపంలో వేదపండితుల అశీర్వచనం, స్వామివార్ల తీర్థప్రసాదాలు అందజేశారు.

## పిల్లలకు పెట్టు పౌష్టికాహారములో
## కోత విదిస్తే మీకు జీతాల్లో కోత-చిత్తా ప్రతాపరెడ్డి

నంద్యాల, జూలై 6, ప్రభాతవార్తప్రతినిధి : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లు ఖర్చును భరిస్తు చిన్నారులకు అ ందించే పౌష్టికాహారములో కోత విదిస్తే మీ జీతాల్లో కూడ కోత ఉంటుందనిరాష్ట్ర అహార కమీషన్ చైర్మన్ చిత్తావిజయప్రతాపరెడ్డి హెచ్చరించారు. గురువారము రాష్ట్ర అహార కమీషన్ చైర్మన్ చిత్తావిజయప్రతారెడ్డి నంద్యాల, మహానంది మండలాల్లో సుడిగాలి పర్యటన చేపట్టారు. ముఖ్యంగా అంగన్వాడీ కేంద్రాలను అయన చెక్ చేశారు. ఐలూరులోని 1,2,3 అంగన్వాడీ కేంద్రాలతో పాటు పొన్నాపురము లోని రేషన్ బియ్యము సరఫరా చేసే వ్యాన్ అకస్మికంగా చెక్ చేశారు. అలాగే అంగన్వాడీ కేంద్రాలతో పాటు ప్రభుత్వం పాఠశాలను కమీషన్ చైర్మన్ చెక్ చేశారు. పేదల కోసం ప్రభుత్వం కోట్లు ఖర్చు చేస్తున్నదని రాష్ట్ర ప్రభుత ్వం రేషన్ సరుకుల ఇళ్లవద్దకే తీసుకుని వెల్లి అందిస్తున్నదని చెప్పారు. అక్కడ ఎలాంటి పొరపాట్లు జరుగ రాదని చెప్పారు. రేషన్ కార్డుదారులు ఎవరు సౌకర్యానికి గురి కాకూడదని చెప్పారు. వమానంది మండలంలోనిగాజులపల్లెలో కూడా అంగన్వాడీ కేంద్రాలను చెక్ చేశారు.

## అడుగంటిన హనవాల్ ఎస్ఎస్ట్యాంకును
## పరిశీలించిన నాయకులు

ఆదోని రూరల్, జూలై 6, ప్రభాతవార్త : అడుగంటిన హనవాల్ ఎస్ఎస్ట్యాంకును సిపిఎం మండల కార్యదర్శి లింగన్న, మండల నాయకులు పి భాషలు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జి హోసల్లి, కడితోట, కౌతాళం మండలంలోని ఐదారు గ్రామాలకు తాగునీరు సరఫరా చేసే హనవాలు ఎస్ఎస్ ట్యాంకు అడుగంటిపోయిందన్నారు. కేవలం 2, 3రోజులకు సరిపడా నీరు మాత్రమే ఉందని అందువల్ల ఆర్డబ్ల్యుఎస్ అధికారులు తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలన్నారు. సిపిఎం నాయకులు దస్తగిరి భాష, సభ్యులు రహీం, పాండు తదితరులున్నారు.

## స్పృహ తప్పి పడిపోయిన విద్యార్థి



జూపాడుబంగ్లా, జూలై 6 ప్రభాతవార్త : మండల కేంద్రమైన జూపాడుబం గ్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9 వ తరగతి చదువుతున్న తంగడంచ గ్రామానికి చెందిన కాశీ అనే విద్యార్థి అకస్మాత్తుగా స్పృహతప్పి పడిపోయాడు. పాఠశాల సమయం ముగియడంతో విద్యార్థులు అందరూ ఇంటికి వెళ్లుతుండగా ఓ విద్యార్థి కాశీని కాలుతో తన్నడంతో పడిపోయాడు. కాశీ తలకు కనపడని మూగ గాయం కావడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లారు. ఇది గమనించి ఉపా ధ్యాయులు చికిత్స నిమిత్తం స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి తరలించారు. వెంటనే డాక్టర్ గంగాధర్ ప్రాథమిక చికిత్సలు నిర్వహించి మెరుగైన వైద్యం కోసం 108 వాహనంలో కర్నూలు ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

## కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో బాబుజగ్జీవన్ రామ్ వర్ధంతి



ఆదోని రూరల్, జూలై 6, ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో గురువారం బాబుజగ్జీవన్ రామ్ 36వ వర్థంతి వేడుకలు జరిగాయి. స్థానిక తిమ్మారెడ్డి బస్టాండ్ సమీపంలో ఉన్న బాబుజగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి 2ని॥లు మౌనం పాటించారు. ఈ సందర్బంగా నియోజకవర్గ ఇంచార్జ్ నీలకంతప్ప, కార్యనిర్వాహక అధ్యక్షుడు దిలీప్‌దోకాలు మాట్లాడుతూ బీహార్ రాష్ట్రంలోని చాంద్వా గ్రామంలో బాబుజగ్జీవన్ రామ్ జన్మించారన్నారు. బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య సమరయోధుడని కాంగ్రెస్ నేత అని రాజకీయాల్లో అత్యున్నత స్థాయికి ఎదిగిన అరుదైన కాంగ్రెస్ నేత అన్నారు. నెహ్రూ మంత్రివర్గంలోని 1946లో తాత్కాలిక ప్రభుత్వంలో నుంచి 1980మద్యకాలంలో కేంద్రంలో అనేక కీలక పదవులు నిర్వహించారన్నారు. భారత ఉప ప్రధానిగా, సమాచార శాఖ, రైల్వే, రవాణ, కార్మిక తదితర శాఖలను 1946నుంచి 1980మద్య కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో కేంద్ర రాజకీయాలలో జగ్జీవన్ రామ్ ఎప్పుడు కీలక స్థానంలో ఉండేవారన్నారు. 34సం॥ల పాటు వివిధ శాఖల్లో అలుపెరుగని నాయకునిగా పేరుగాంచారన్నారు. అప్పటి హరిజనుల జీవన స్థితిగతుల వికాసం కోసం జీవితాంతం కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మారుతిరావు, యువజన నాయకులు దేవిశెట్టి వీరేష్, పట్టణ కార్యదర్శి సాయినాథ్, యువజన నాయకుడు దేవిశెట్టి వీరేష్, శ్రీనిత్, సుంకన్న, మనియర్ ఇర్ఫాన్, షేక్షావలి, పీరుసాబ్, మద్దిలేటి, రాము తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



మహానంది, జూలై 6, ప్రభాతవార్త: మహానంది మండలం లోని బుక్కాపురం గ్రామంలో జగనన్న సురక్ష అనే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి హాజరయ్యారు. బుక్కాపురం గ్రామానికి విచ్చేసిన ఆయనకు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న సరక్ష కార్యక్రమంలో భాగంగా 11 రకాల సర్టిఫికెట్లను అందిస్తున్న ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఏ ప్రభుత్వం చేయని సంక్షేమ పథకాలు మన ముఖ్య మంత్రి ప్రవేశపెట్టారని తెలిపారు. ఇది చూసి ఓర్వలేక చంద్రబాబు నాయుడు జగనన్న ప్రభుత్వంపై విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అన్ని సంక్షేమ పథకాలు అందాలంటే జగనన్న ప్రభుత్వం అధికారంలోకి రావాలని దీన్ని ప్రజలు గుర్తించి మరోసారి అవకాశం కల్పించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో తహాశీల్దార్ జనార్థన్‌శెట్టి, ఇంచార్జీ ఎంపిడిఓ శివనాగజ్యోతి, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల పక్షపాతి జగనన్న



చాగలమర్రి, జూలై 6, ప్రభాతవార్త: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల పక్షపాతి అని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి తెలిపారు. గురువారం చాగలమర్రిలోని కోటగడ్డవీధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం ద్వారా ప్రజలు లబ్ధిపొందిన వివరాలను ప్రజలకు తెలిపి ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల కన్నీళ్లను తుడిచేందుకే ముఖ్యమంత్రి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. పేద మహిళలకు సంక్షేమ పథకాల అమలులో ప్రాధాన్యత ఇవ్వడం ఆశాదాయకమని తెలిపారు. అర్హులైన ప్రతి పేద కుటుంబాన్ని ఆదుకోవాలన్నది తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. అలాగే వీధిలో ఉన్న దస్తగిరిస్వామికి ఫాతేహాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి షేక్ బాబులాల్, మండల కన్వీనర్ కుమార్‌రెడ్డి, ఉపసర్పంచ్ మహమ్మద్ సోహేల్, మండల ఉపాధ్యక్షులు ముల్లా రఫి, మండల కో ఆప్షన్ సభ్యుడు ఇబ్రహీం, ఎంపిటిసిలు ఫయాజ్, లక్ష్మిరెడ్డి, సర్పంచ్ గోవిందయ్య, వైసీపీ నాయకులు ముల్లా ఖాదర్ బాషా, మండల ప్రచార కార్యదర్శి పెయింటర్ రఫి, మెడికల్ స్టోర్ నాగేంద్ర, ఐడియా బాబు, ఆర్ఎస్ రమణ, దేవేంద్రనాథ్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, కొండయ్య, తహసీల్దార్ సుభద్రమ్మ, ఎంపిడివో మహబూబ్ దౌలా, ఏఈలు షాజహాన్, షఫివుల్లా, ఏవో రంగనేతాజీ, కొండారెడ్డి తదితర శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

## ఆదర్శవంతమైన పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి : ఎమ్మెల్యే సుధాకర్



కర్నూలు రూరల్, జూలై 6, ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమం త్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు ఆదర్శవంతమైన పాలన అందిస్తున్నాడని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ అన్నారు. గురువారం మండలంలోని సుంకేసుల గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ఎమ్మెల్యే సుధాకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే సుధాకర్‌ను స్థానిక వైసిపి నాయకులు, గ్రామప్రజలు పూలమాలతో ఘనంగా ఆహ్వానించారు. మహిళలు ఎమ్మెల్యేకు హారతినిచ్చి తిలకం దిద్దారు. ఎమ్మెల్యే గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి సిఎం జగన్ పరిపాలనలో ఆ కుటుంబానికి సంక్షేమ పథకాల ద్వారా ఎంత మొత్తం వారి అకౌంట్‌లో నగదు జమ చేయబడిందనేది వివరించి మరొకసారి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాలని ప్రజలను కోరారు. ఇందుకు గ్రామస్తులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుండి సమస్యలు ఎదుర్కొంటున్న మా గ్రామానికి వైసిపి ప్రభుత్వం వచ్చాక సంక్షేమ పథకాలు మా ఇంటికి వచ్చే విధంగా చేశారన్నారు. వాలంటరీ వ్యవస్థ సచివాలయం ద్వారా మా గ్రామంలోనే మేము అన్ని సేవలు పొందేలాగా మార్పులు తీసుకువచ్చిందన్నారు. గతంలో కమిటీలు ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని ప్రతి లబ్ధిదారుల నుండి కొంతమేర అవినీతి చేశారని కానీ జగనన్న ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అర్హత ఉంటే చాలు ఎటువంటి సిఫారసు లేకుండానే ప్రభుత్వం అందిస్తుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే అవ్వ, తాతలను పలకరిస్తూ అక్కచెల్లెమ్మలు, వికలాంగులు, వృద్ధులను ఆప్యాయంగా పలకరిస్తూ బడికి, కళాశాలకు వెళ్లే విద్యార్థులను కలిసి వారికి ఇంకా ఏమైన సమస్యలున్నాయా.. సంక్షేమ పథకాలలో మీరు లబ్ధిదారులు కాలేదా.. అని ఆరాతీసి వాలంటరీలు, సచివాలయ సిబ్బంది, అధికారులను వెంటబెట్టుకుని గ్రామంలో ప్రతి వీధికి తిరిగారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిపి డి వెంకటేశ్వరమ్మ, వైస్ ఎంపిపి నెహెమ్యా, మాజీ మండల ఉపాధ్యక్షుడు డి వాసు, ఉల్చాల గ్రామ సర్పంచ్ విద్యాసాగర్, ఎంపిడిఓ అజాంఖాన్, ఈఓఆర్‌డి నాగేశ్వర్‌రెడ్డి, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## డా.వై.యస్.రాజశేఖర్‌రెడ్డి జయంతిని ఘనంగా నిర్వహిద్దాం -ఎమ్మెల్యే



నందికొట్కూరు, జూలై 6, ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రిగా అనేక సంక్షేమ పథకాలతో జనం మెచ్చిన నాయకునిగా ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచి పోయిన స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి డా.వై.యస్.రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిద్దామని నియోజకవర్గం ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ తెలిపారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతు ఈ నెల 8న డా.వై.యస్.ఆర్.జయంతి పురస్కారించుకొని పట్టణంతో పాటు అన్ని మండల కార్యాలయాలలో వేడుకలు నిర్వహించి పలు కార్యాక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. అలాగే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో నియోజకవర్గంలో నిరుద్యోగులు తమకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారని అందుకు గాను వారికి ఉపాధి చూపేందుకు ఈ నెల 14న స్తానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్కిల్ డెవలెఫ్‌మెంట్ ద్వారా మెగా జాబ్‌మేళా జరుగుతుందని దీనిని నిరుద్యోగులు తమ అర్హతలను బట్టి సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. అనంతరం బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి సంధర్భంగా ఎమ్మెల్యే ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి చెరుకుచెర్ల రఘురామయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ రబ్బానీ, మున్సిపల్ కౌన్సిలర్లు జాకీర్‌హుస్సేన్, ఉండవెల్లి ధర్మారెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు సగినేలవెంకటరమణ, వైకాపా నాయకులు దేశెట్టి శ్రీనువాసులు, రిటైర్డ్ ఎస్సై జాన్, తమ్మడపల్లి విక్టర్, బాలస్వామి, పట్టణ మహిళా ప్రధాన కార్యదర్శి డా.వనజ తదితరులు పాల్గొన్నారు.

## సీమ అబివృద్ధిపై దృష్టి పెట్టండి ప్లీజ్



నంద్యాల, జూలై 6, ప్రభాతవార్తప్రతినిధి : అంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలుగా బాధ్యతలు చేపట్టినమేడమ్ పురందేశ్వరీ గారు రాయలసీమ అబివృద్ధిపై కాస్త దృష్టి పెట్టాలని సీమ సాగునీటి సమితి అధ్యక్షులు బొజ్జదశరథరామిరెడ్డి బిజెపి అధ్యరాలు పురందేశ్వరీదేవికి లేఖ వ్రాశారు. అందులో సారాంశము ఏమనగా మేడమ్ గతంలో మీ తండ్రి నందమూరి తారకరామారావు రాయలసీమ సాగు నీటి సమస్యలను అర్థము చేసుకుని సీమ జిల్లాల్లో తాగు నీరు, సాగు నీటికి కీలకమైన తెలుగు గంగ .గాలేరునగరి, హంద్రీనీవా ప్రాజెక్టులకు పాలనా పరమైన అనుమతులు ఇచ్చారు. తలెఉగు గంగ నిర్మాణాన్ని క్రియాశీలకంగా చేపట్టారు. సీమ సాగు నీటి అంశాన్ని సవివరముగా మీకు తెలుపడానికి గతంలో మీరు మాకు అవకాశాలు ఇచ్చారు.సీమ బ్రతుకు తెరువు సమస్యలను అర్థము చేసుకున్న నందమూరి వంశములోజన్మించిన మీకు కూడా రాయలసీమ పరిస్థితిపై స్పస్మటైన అవాగామణ ఉన్నది. సీమ ప్రజలు వేలాదిమంది స్వచ్చందంగా పాల్గొని నిర్వహించిన సిద్దేశ్వరం అలుగు ప్రజా వంఖుస్థాపన మొదలు సీమ సాటు నీటిపై రాయలసీమ ప్రజా పోరాటాటు గురించి మీకు స్పస్మటంగా తెలుసుఅవసయాలను మీరు అనేక సమావేశాల్లో కూడా వ్యక్త పరచినందుకు మీకు దన్యవాదాలు .బారతీయ జనతా పార్టి కేం ద్రములో అదికారములో ఉంది కాబట్టి మీరు ఎపి అద్యక్షురాలిగా ఎపికి కావల్సిన అవసరాలను తీరుస్తారని అనుకుంటున్నాడు. అందులో బాగంగా అంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు ప్రదాన కేంద్రము కర్నూలుల్లో ఏర్పాటు (బారతీయజనతా పార్టి డిక్లరేషన్), సిద్దేశ్వరముఅలుగు నిర్మాణం(కల్వకుర్తి నంద్యాల, జాతీయ రహదారిలో సంగమేశ్వరమువద్ద నిర్మించే తీగల వంతెన బదులగా అలుగుతో కూడిన వంతెన) నిర్మాణముజాతీయ ప్రాజెక్టుగా గుం డ్రేవుల రిజర్వాయరు నిర్మాణము(అంధ్రప్రదేశ్ రాష్ట్ర భజనచట్టంప్రకారముఉమ్మడి ఎపి సర్వే చేపట్టిన ప్రాజెక్టు)పట్టిసీమ ద్వారా అదాయ అయిన నీటిని రాయలసీమ ప్రాజెక్టులకు కేటియింపులు(అంధ్రదేశ్ రాష్ట్ర విభజన చట్టంప్రకారముఅంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభ ప్రకటన ప్రకారము)శ్రీశైలంరిజర్వాయరు పూర్తిగా రాయలసీమ నెల్లూరు, ప్రకాశంమహబూబ్‌నగరు జిల్లాఅసరాలకుమాత్రమే వినియోగించేలాగోదావరి నీటిని నాగార్జున సాగర్ అయకట్టుకు తరలించే ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టడము(అంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టం ప్రకారము)రైల్వేవాగన్ రిఫైర్ యూనిట కర్నూల్లో ఏర్పాటు(ఉమ్మడి అంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శంకుస్థాపనజరిగిన ప్రాజెక్టు) జాతీయ స్థాయి వ్యవసాయ విశ్వవిద్యాలయమురాయలసీమలో ఏర్పాటు (అంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టంప్రకారము) వీటిని మీరు కేంద్ర వద్ద ప్రస్థావించి రాయలసీమ మీకు సాధ్యములో మళ్లి అలనాటి రాయలు ఏలిన రత్నాల సీమగా తయారు చేస్తారని ఆశిస్తున్నామని లేఖలో పొందు పరచాం

## టీడీపీ రెండో వర్గం నాయకుల ఆశలు ఆవిరైనట్టేనా.....?



- బస్సు యాత్రలో తేల్చి చెప్పిన టీడీపీ నాయకులు

ఆదోనిటౌన్, జూలై06, ప్రభాతవార్త ; టీడీపీ మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు బంధుప్రీతితో వచ్చిన సమస్య వల్ల టీడీపీలో రెండు వర్గాలు ఏర్పడ్డాయి. అందులో ఒక వర్గం మీనాక్షినాయుడు ఉంటే రెండో వర్గంలో గుడిసె క్రిష్ణమ్మ, దేవేంద్రప్ప, భాస్కర్‌రెడ్డి, రావూఫ్‌లు ఉన్నారు. గత కొన్ని రోజులుగా రెండో వర్గం వారు మాజీ సీఎం చంద్రబాబునాయుడు, యువనేత లోకేష్‌బాబు, రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెంనాయుడు చుట్టూ తిరుగుతూ మా నలుగురిలో ఏ ఒక్కరికి ఆదోని ఎమ్మెల్యే అభ్యర్థి టికెట్ ఇచ్చినా గెలిపిస్తామని వారి చుట్టూ ప్రదక్షణ చేసిన విషయం విధితమే. అంతేగాకుండా ఇన్ని రోజులు నలుగురికి వచ్చే ఎన్నికల్లో ఏ ఒక్కరికీ అయినా సీటు దక్కుతుందని ఆశ ఉండేది. అయితే గురువారం టీడీపీ బస్సు యాత్ర చాగి నుంచి ఆదోని వరకు కొనసాగింది. సానిఇక పాత బస్టాండు కూడలిలో డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్దద ఏర్పాటు చేసిన సభలో టీడీపీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు బీటీ నాయుడు, మాజీ కేంద్ర మంత్రి కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి, మాజీ మంత్రులు కేఈ ప్రభాకర్, టీడీపీ నాయకులు తిక్కారెడ్డి, సోమిశెట్టి వెంకటేశ్వర్లు సభలో చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీల గురించి కార్యకర్తలు, ప్రజలకు వివరించారు. అనంతరం వచ్చే ఎన్నికల్లో సీఎంగా చంద్రబాబునాయుడిని గెలిపించాలని, ఆదోనిలో మీనాక్షినాయుడిని ఎమ్మెల్యేగా గెలిపించాలని తెలిపారు. దీంతో అక్కడున్న ఒక వర్గం సంతోషంగా కేరింతలు, జేజేలు కొడుతుంటే రెండో వర్గం నాయకులు దిగ్భ్రాంతికి గురయ్యారు. అంతేగాకుండా రెండో వర్గంలోని గుడిసె క్రిష్ణమ్మ, భాస్కర్‌రెడ్డి, దేవేంద్రప్ప, రంగస్వామి, రావూఫ్, రామచంద్ర ముఖాల్లో కళ తప్పింది. ఆదోని అసెంబ్లీ సీటు తమకే వస్తుందని టీడీపీ వర్గీయులు కన్న కలలు అడిఆశలయ్యాయి. ఇంత బహిరంగంగా జిల్లా అధ్యక్షుడు చెప్పడంతో వారు నివ్వెరపోయారు. అయితే

## సిఎం జగన్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి



ఆదోని రూరల్, జూలై 6, ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని పెద్దహరివాణం గ్రామంలో నాల్గోరోజు జగనన్న సురక్ష, గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో ప్రజల యొక్క సమస్యలు తెలుసుకుని నవరత్నాల ద్వారా ప్రజలకు అందుతున్న సేవలు, సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే సాయి మాట్లాడుతూ ప్రతి గడపకు తిరుగుతూ ప్రతి ఇంటికి రూ.3లక్షల వరకు లబ్ది చేకూర్చడం జరిగిందన్నారు. గ్రామంలో తాగునీటి పైప్‌లైన్ ద్వారా ప్రతి ఇంటికి కుళాయిలు అందించేందుకు జలజీవన్ మిషన్ ఎస్టిమేషన్ ద్వారా మండలంలో అన్ని గ్రామాలకు కలిపి రూ.81కోట్లతో ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా కుల, ఆదాయ తదితర సర్టిఫికేట్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. గతంలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలంటే కార్యాలయాల చుట్టూ తిరిగి డబ్బును వృధా చేసుకునే వారని జగనన్న ప్రభుత్వంలో వారి ఇంటి వద్దకే అందుతున్నాయన్నారు. అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమ్మఒడి కార్యక్రమాన్ని నిర్వహించారు. సిఎం జగన్ విద్యాభివృద్ధికి పెద్దపీత వేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మధుసూదన్, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ కామాక్షి తిమ్మప్ప, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు మంజుల, రేణుక, వైస్ ఎంపిపి పుష్పలత, వీరేశప్ప, గ్రామసర్పంచ్ రాము, ఎంపిటిసి బసవరాజు, ఎంపిడిఓ గీతావాణి, తహశీల్దార్ వెంకటలక్ష్మి, డిటి రజనీకాంత్, ఆర్ఐ జయరాంరెడ్డి, ఎంఈఓ శివరాములు, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ నాగమల్లయ్య, ఈఓఆర్‌డి జనార్దన్, పంచాయతీ అధికారులు, మెడికల్ నాగరాజు, సీనియర్ నాయకులు నక్షత్ శ్యామ్, హనుమంతప్ప, కరెప్ప, మధు, సంతోష్, నాగరాజు, బలరాం, గాదిలింగ, నాగార్జున, గజప్ప, మారిల ంగా, డాబా రెడ్డి, సర్దార్ రాజప్ప, చంద్ర, గోపాల్, ఉల్లెప్ప, తాయన్న, దస్తగిరి నాయుడు, చిన్న ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

## దుర్మార్గపు పాలనకు తెరదించుదాం

-7 అసెంబ్లీ సెగ్మెంట్లలో టిడిపి అభ్యర్థుల విజయమే ధ్యేయం

-నంద్యాల జిల్లా నూతన టిడిపి అధ్యక్షుడు



నంద్యాల, జూలై 6, ప్రభాతవార్త: రాష్ట్రంలో వైసీపీ దుర్మార్గపు పాలనకు తెరదించుదామని సైకో పోవాలి, సైకిల్ రావాలి అనే నినాదంతో ప్రజల్లోకి తీసుకెళ్లి నంద్యాల పార్లమెంటు పరిధిలోని 7 అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలో టిడిపి అభ్యర్థుల విజయానికి అందరం కలిసి కట్టుగా పోరాటం కొనసాగిద్దామని నంద్యాల జిల్లా టిడిపి నూతన అధ్యక్షుడిగా నియమితులైన మల్లెల రాజశేఖర్ పేర్కొన్నారు. గురువారం నంద్యాల టిడిపి ఇంచార్జీ భూమా బ్రహ్మానందరెడ్డి అధ్వర్యంలో కార్యకర్తలు, మహిళలకు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. పరిచయ కార్యక్రమం అనంతరం మల్లెల రాజశేఖర్ మాట్లాడుతూ ప్రజలకు వ్యతిరేకంగా పాలన కొనసాగిస్తున్న ఈ ప్రభుత్వాన్ని పారద్రోలాలంటే మహిళా కార్యకర్తలు, వార్డు, జిల్లా సభ్యులందరు కూడ కలిసికట్టుగా పనిచేయాలన్నారు. గతంలో కర్నూలు జిల్లా పరిషత్ చైర్మన్‌గా పనిచేసినప్పుడు నంద్యాల జిల్లాలోని ప్రతి టిడిపి కార్యకర్తతో పరిచయాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈనాలుగు సంవత్సరాల కాలంలో ఆంధ్రప్రదేశ్ 40 సంవత్సరాలు వెనుకబడిపోయిందన్నారు. మీ సమస్యను మా సమస్యగా తీసుకుంటానని అదిష్టానం ఇచ్చిన అదేశాల మేరకు మీని మేనిఫెస్టో అధారంగా పేద ప్రజల సంక్షేమం కోసం మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తిరిగి ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించేంత వరకు పోరాడదామన్నారు. రాబోయే కొద్ది రోజుల్లో నంద్యాల జిల్లా కేంద్రంలో కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తానన్నారు. టిడిపి అనుబంధ సంఘాలు కొన్ని చురుగ్గా లేవని వాటన్నింటిని కూడ చొరవతీసుకొని ఐటిడిపితో అనుసంధానం చేసి ప్రజల్లో టిడిపి పార్టీ పట్ల పెరుగుతున్న అదరణను గుర్తుచేసుకొని ప్రతి కార్యకర్త టిడిపి గెలుపుకోసమే పనిచేయాలని సూచించారు. నేటి సమాజంలో మహిళలే అత్యధిక ప్రాధాన్యతగా ఉంటున్నారని పేర్కొన్నారు. గ్రామ పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులను భూమా బ్రహ్మానందరెడ్డి పరిచయం చేశారు. కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు మణియార్ ఖలీల్, రాష్ట్ర కార్యదర్శి జిల్లెల శ్రీరాములు, గోస్పాడు మండల నాయకులు ఇసుకపల్లె ఈశ్వర్‌రెడ్డి, శ్రీనివాసయాదవ్, విశ్వనాదరెడ్డి, మాజీ కౌన్సిలర్లు ముడియం కొండారెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, ఎస్సీ, ఎస్టీ రాష్ట్ర కన్వీనర్ మద్దికెర కైలాస్, వాల్మీక సంఘ నాయకుడు బోయ రామకృష్ణ, రిటైర్డు ఉపాధ్యాయులు ఉస్మాన్‌బాష, మహిళలు కార్యకర్తలు శ్రీలక్ష్మీ, నసిరాబేగంతో పాటు అధిక సంఖ్యలో కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మృతిచెందిన కార్యకర్తను పరామర్శించిన భూమా

ఉయ్యాలవాడ, జూలై 6, ప్రభాతవార్త: ఉయ్యాలవాడ మం డలం కొండుపల్లె గ్రామానికి చెందిన చిన్నబోయన్న అనా రోగ్యంతో మృతిచెందిన విషయం తెలుసుకున్న బిజెపి నాయకుడు భూమా కిశోర్‌రెడ్డి చిన్నబోయన్న మృతదేహా నికి పూలమాలలువేసి నివాళ్లు అర్పించి వారి కుటుంబాన్ని ఓదార్చారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ఒక మంచి విశ్వాసమిత్రున్ని కోల్పోయామని ఆయన తెలిపా రు. ఆయన ఆత్మకు శాంతికలగాని ఆయన తెలిపారు. ఈయన బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సంగీత, నృత్యంపై శిక్షణ తరగతులు

కర్నూలు విద్య, జూలై 6, ప్రభాతవార్త : 2023-24 విద్యాసంవత్సరానికి గాను నగరంలోని ప్రభుత్వ శారదా సంగీత నృత్య కళాశాల యందు ప్రవేశానికి ధరఖాస్తులు ఇవ్వబడుచున్నాయి. అసక్తిగల వారు గాత్రం, వయోలిన్, నాదస్వరం, మృదంగం, డోలు, కూచిపూడి నృతం విభాగాలలో చేరవచ్చన్నారు. జూలై 1 నాటికి 10 సంవత్సరాలు వయసు నిండి ఉండాలన్నారు. కళాశాల యందు సర్టిఫికెట్‌కోర్సు 4 సంవత్సరాలు పూర్తిచేసిన వారు డిప్లొమో కోర్సు రెండు సంవత్సరాలు చేరుటకు అర్హులు. విద్యార్థులకు, గృహిణులకు, ఉద్యోగస్థులకు అందరికి అనుకూలంగా ఉదయం, సాయంత్రం తరగతులు నిర్వహించబడును. ధరఖాస్తులకు చివరి తేది 31-08-2023.

## గడప వద్దకే ప్రభుత్వ పాలన

: ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి..



జంపాపురం(కోసిగి), జూలై 6 ప్రభాతవార్త : గడప వద్దకే ప్రభుత్వం వెళ్లి పాలన కొనసాగిస్తోందని, ఇందులో భాగంగానే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా వైకాపా ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోందని మంత్రాలయం ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి అన్నారు.. గురువారం మండల పరిధిలోని జంపాపురం గ్రామంలో మండల ఇంచార్జీ మురళీమోహన్‌రెడ్డి, ఎంపీపీ లవకుశ ఈరన్న, ఐరన్‌గల్ శ్రీనివాసరెడ్డిలతో కలసి ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి ఇంటింటికి కలయతిరిగారు.. ఈ సందర్బంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలోని ప్రతి ఇంటిని సందర్శించి వారి ఇంటిలోని సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని అక్కడికక్కడే పరిష్కరించే దిశగా కృషి చేయాలని సూచించడం జరిగిందన్నారు..ప్రభుత్వం జగన్ నేతృత్వంలో ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను విచారించి పథకాలు అందనిచో వెంటనే ఆ ఇంటికి జగనన్న సంక్షేమ పథకాలను అందించాలని అధికారులను ఆదేశించారు.. ఈ సందర్భంగా ప్రభుత్వం విడుదల చేసి సంక్షేమ పథకాల బ్రోచర్‌లను ప్రతి ఇంటికి అందించారు.. అందించారు..ఈ కార్యక్రమంలో ఎంపీడివో రాజేంద్రప్రసాద్, తహశీల్దార్ రుద్రగౌడ్, సీనియర్ నాయకులు నాడిగేని నరసింహులు, మాణిక్యరాజు, ఉరుకుంద ఈరన్న స్వామి ట్రస్ట్‌బోర్డు సభ్యులు బుళ్లి నరసింహులు, యువనాయకులు జగదీష్‌స్వామి, నాడిగేని నాగరాజు, కాంట్రాక్టర్ బసిరెడ్డి, మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

## పారదర్శకంగా జగనన్న సురక్ష సేవలు

- ఎమ్మెల్యే శిల్పాచక్రపాణిరెడ్డి




వెలుగోడు, జూలై 6, ప్రభాతవార్త: ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఎలాంటి సర్వీసు చార్జీలు లేకుండా అధికార యంత్రాంగం తరలి వచ్చి పారదర్శకంగా జగనన్న సురక్ష క్యాంప్ ద్వారా 11 రకాల సేవలు అంధించడం జరుగుతున్నదని దీనిని ప్రజలు ఉపయోగించుకోవాలని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పాచక్రపాణిరెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని గుంతకందాల గ్రామంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ఇంకా ప్రభుత్వ పథకాలు పొందని వారి నుండి వాలెంటీర్లు కారణం తెలుసుకొని వారికి తగిన సర్టిఫికెట్లు తక్షణమే ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. జగనన్న సురక్షలో 237 సమస్యలు రాగా 230 సమస్యలు పరిష్కారించడం జరిగిందని మిగిలిన ఏడు కూడ పరిశీలిస్తున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.డి.ఓ. అమానుల్లా, తహసిల్దార్ నారాయణరెడ్డి, సర్పంచ్ అచ్చమ్మ, ఎం.పి.పి.లాలం రమేష్, జడ్పీ కో-ఆప్షన్ మెంబర్ సయ్యద్‌సులేమాన్, ఎం.పి.టి.సి.సుమలత, సచివాలయం సిబ్బంది, వాలెంటీర్లు, గృహసారధులు, సచివాలయ కన్వీనర్లు, వైకాపా నాయకులు దేశం తిరుపంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం అభినందనీయం - ఎమ్మెల్యే శ్రీదేవమ్మ



తుగ్గలి, జూలై 6, ప్రభాతవార్త : ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న ప్రజల కోసం జమ్ కేర్ కామినేని హాస్పిటల్ వారి ఆద్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే శ్రీదేవమ్మ పేర్కొన్నారు. మండల పరిధిలోని పెండేకల్లు ఆర్ఎస్ హైస్కూల్ ఆవరణలో జంకేర్ కామినేని హాస్పిటల్ సీనియర్ మేనేజర్ వేణుగోపాల్‌రెడ్డి వైద్యబృందంచే పేదప్రజలకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్యశిబిరాన్ని గురువారం పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ ప్రారంభించారు. పేదలు ఉచిత వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. బిపి, షుగర్, ఈసిజితో పాటు మరిన్ని టెస్టులు చేసి రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అలాగే జంకేర్ కామినేని హాస్పిటల్ నందు గుండె ఊపిరితిత్తులు, మూత్రపిండాలు, ఎముకలతో పాటు మరిన్ని అవయవాలకు ప్రత్యేక వైద్యులచే అత్యాదునిక పద్దతిలో వైద్యం అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి పులికొండ నాయక్, మండల అధ్యక్షుడు జిట్టా నాగేష్, సర్పంచ్ గౌరవ సలహాదారుడు పాటిల్ సుధాకర్‌రెడ్డి, మారెళ్ల సింగిల్‌విండో అధ్యక్షుడు అట్లగోపాల్‌రెడ్డి, రాంపల్లి నాగభూషణంరెడ్డి, తుగ్గలి మోహన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, అట్లా బసిరెడ్డి, మధుయాదవ్, విద్యాకమిటీ చైర్మన్ నాగరాజు, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్‌చాణిక్యతో పాటు పలువురు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



గూడూరు, జూలై 6, ప్రభాతవార్త : గూడూరు పట్టణంలో గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో హరిజన రాజు (26) అనే వ్యక్తి మృతి చెందాడు. పట్టణంలోని ఒక మినరల్ వాటర్ ప్లాంట్‌లో పనిచేసూ జీవనం సాగిస్తున్నాడు. ఎప్పటిల్లాగే గురువారం రాత్రి వరకు మినరల్ ప్లాంట్‌లో పనిచేశాడు. ఇదే పనిని ముగించుకొని రాత్రి ఇంటికి నడుచుకుంటూ వెళ్లే దారిలో కర్నూలు నుంచి పోలకల్ గ్రామానికి వెళ్లే బోలేరో వాహనం ఢీ కొట్టింది. దీంతో ప్రమాదానికి గురైన రాజుకు తీవ్ర గాయాలు అయ్యాయి. చికిత్స కోసం స్థానికులు వెంటనే పెంచికలపాడు వైద్యశాలకు తరలించారు. అక్కడ వైద్య తీసుకుంటుండానే రాజు మృతి చెందాడు. మృతినికి భార్య సంధ్య ఇద్దరు సంతానం కలిగి ఉన్నాడు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే గూడూరు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నారు.